Registered No. 1118

దినపత్రిక అణా.

ఆంధ్రపత్రిక

ANDHRA PATRIKA

Founder
K. NAGESWARA RAO

Editor
S. SAMBHU PRASAD

Vol. 28 ★ మదరాసు 6-1-42 మంగళవారము MADRAS, TUESDAY JANUARY 6, 1942 ★ No. 275

ప్రకటన

ఈ ప్రకటన మూలకం తెలియ పర్చవలసినదేమనగా ఆల్ ఇండియా పాల్సు నునిలో స్థాపించబడిన కంపెనీనుండి, నేను ది 26-12-41 నుండి, మేనేజరుగా పని చేసుకొనియున్నాను. ది 26-12-41 వరకూ ప్రకటించబడిన పాల్సు విషయమైగాని, ప్రయోజనాలు విషయమైగాని నాకు ది 1-1-42 లోగా, నెం. 26 & 27 పాల్సు ప్రయోజనిష్టులో తెలియపరచినట్లుగా, పట్టిక్లయిములు, తెగావాలు రాలేదు. కావున నెం 27 వరకూ జరిగిన పాల్సువిషయమై యున్నయానత్తు రికార్డును రద్దుచేయబడినది. ఇటుపై ఆ పేరులో స్థాపించినపక్షం పాల్సు కంపెనీతో, నా కెట్టిసంబంధమును లేదని తెలియచేయనైనది.

ది 2-1-1942. బి. నూకయ్యనాయుడు

గుంటూరు మ్యునిసిపాలిటీ

ఈ తేదివరకు సవరణ కాబడిన 1920 సం॥రం నె 5 రు డిస్ట్రిక్టు మ్యునిసిపాలిటీల ఆక్టుయొక్క నె 78 రు సెక్షన్ క్రింద గుంటూరు మ్యునిసిపల్ కౌన్సిలువారు ది 22-12-41 గల నె 2 రు తీర్మానము ప్రకారం ఈక్రింద వివరించిన రిజైజుచేయబడిన నోటీసుప్రకారం ది 1-4-42 లగాయతు గుంటూరు మ్యునిసిపల్ సరిహద్దులలో ఆస్తిపన్నును పదరు గుంటూరు మ్యునిసిపల్ కౌన్సిలువారు వసూలు చేయుదురని ఇందు మూలముగా ప్రకటన చేయడమైనది. ఆరీతి ప్రకారం పన్నులు వసూలు చేయుటకు యేమైన ఆక్షేపణలు వున్నయెడల, అవి ఈ ప్రకటన జిల్లాగెజెటులో ప్రచురింపబడిన నెలరోజులలోగా దాఖలు కాబడినయెడల కౌన్సిలువారిచే విచారించబడును. పదరు నెలరోజులు తరువాత దాఖలుకాబడు ఆక్షేపణలు విచారించబడవు.

1. మదరాసు డిస్ట్రిక్టు మ్యునిసిపాలిటీల ఆక్టుక్రిందగాని, యిప్పటికి అమలులో వున్న మరి ఏ ఇతర చట్టములక్రిందగాని మినహాయింపబడేవాటిమీద తప్ప, గుంటూరు మ్యునిసిపల్ సరిహద్దులలో నున్న అన్నిస్థలములమీదను, ఇండ్లమీదను ఈ ఆక్టుయొక్క నె 81 రు సెక్షనుక్రింద విధింపబడు ఆస్తిపన్ను ఈక్రిందివానిని కలిగియున్నది.

(ఎ) సామాన్యపనులనిమిత్తం పన్ను అర్ధ సంవత్సరమునకు నూటికి రు 5-0-0 చొప్పునయున్నూ

(బి) నీటియొక్కయు, మురికికాలవల యొక్కయు పన్ను అర్ధ సంవత్సరమునకు నూటికి రు 2-8-0 చొప్పునను నీటి పన్ను రు 2-0-0 చొప్పున, మురికికాలవ పన్ను రు 0-8-0 చొప్పున

(సి) పాయిఖానా పన్ను అర్ధసంవత్సరమునకు నూటికి రు 1-0-0 చొప్పునయున్నూ

(డి) దీపపుపన్ను అర్ధ సంవత్సరమునకు నూటికి రు 1-0-0 చొప్పునయున్నూ

(ఇ) విద్యకొరకు పన్ను అర్ధ సంవత్సరమునకు నూటికి రు 0-8-0 చొప్పునయున్నూ

(యఫ్) వ్యవసాయపు పనులకు మాత్రము ఉపయోగించబడనట్టియు, గృహములు కట్టబడనట్టియు, గృహములకు సమీపముగాగాని, కలిసిగాని యుండనట్టియు స్థలములకు సామాన్యపనులనిమిత్తం వాటియొక్క కిమ్మతుమీద అనగా Capital Value మీద అర్ధ సంవత్సరమునకు రు 0-3-0 చొప్పునయున్నూ

(జి) వ్యవసాయపుపనులకుమాత్రమే ఉపయోగించబడు భూములకు సామాన్యపనుల నిమిత్తం 1920 సం॥రపు మద్రాసు లోకలు బోర్డుల ఆక్టుయొక్క 79 వ సెక్షనులోని నిబంధనల ననుసరించి లెక్కింపబడిన అట్టి భూముల సంవత్సరవారి విలువలో అనగా Annual Value లో రూపాయికి అర్ధ సంవత్సరమునకు రు 0-4-0 చొప్పుననున్నూ పన్నులు వసూలు చేయబడును.

వ్యవసాయము భూములపైన నీటిపన్ను, మురికికాలువల పన్ను, విద్యపన్ను, దీపపు పన్నులు వసూలు చేయబడవు.

సంవత్సరమునకు రు 12-0-0 గాని, అంతకు తక్కువగాని ఆదాయమువచ్చు ఇండ్లమీద, భూములమీద, అయా ఆసామీలకు ఆస్తిపన్ను వేయబడిన ఇతర ఇండ్లుగాని భూములుగాని లేనియెడలను సదరు ఆసామీలు వృత్తిపన్నుకుగాని ఇన్‌కంటాక్సుకుగాని అర్హులు కాకపోయినయెడలను ఆస్తిపన్ను వేయబడదు.

మ్యునిసిపల్ ఆఫీస్, గుంటూరు
ది 22-12-41

(సం) కే. రామకృష్ణయ్య చౌదరి,
కమీషనరు

లేడీపుష్పలేహ్యం

మధురమయినది. మలబద్ధము, అజీర్ణము, గర్భవాయువు, మూలవ్యాధి మొదలైన వాటిని హరించి కాలవిరేచనమును చక్కగా కలిగించును. 15 తులిడబ్బి రు 0-10-0 వి.పి. చార్జి రు 0-7-0

పి. శి. ఏ. అందు కంపెనీ, No. 2. ఆయుర్వేదసమాజం, పెరిదేవి, నెల్లూరుజిల్లా.

ఇండియన్ బ్యాంకు, లిమిటెడ్.

(స్థాపితము - 1907)

హెడ్ ఆఫీసు: నార్తుమీనిరోడ్, మద్రాసు.

అనుమతిపొందిన మూలధనము	రు. 60,00,000
జారీచేసి, చందాలుచేయబడిన మూలధనము ...	రు. 48,00,000
చెల్లించిన మూలధనము ...	రు. 12,80,000
రిజర్వు, చెల్లింపబడని లాభములు, యితర నిధులు	రు. 21,28,200

అన్నివిధములైన బ్యాంకింగ్ వ్యాపారము చేయబడును.

శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ

హెడ్డాఫీసు: ఏలూరు.

శాస్త్రోక్తమైన, గుణవంతములయిన సమస్త ఆయుర్వేద ఔషధములు యుద్ధపూర్వపు ధరలకు విక్రయించబడును.

కేటలాగు ఉచితము.

బ్రెడ్, వెన్న ఈస్వల్పాహారము తిన్నప్పటికి కష్టముగా నుండెను

నరములబలహీనత, అజీర్తి, పిటిపి తేదిరకపే పాత్రైనది

క్రొత్తటోపి లేకున్నను మానెగాని

IRVING'S
Yeast-Vite
TONIC TABLETS

ఇర్వింగ్స్ ఈస్టువైట్ టానిక్ విళ్లలు

లేకుండ యుండజాలను

అయ్యా, కొన్నిఏండ్లబట్టి నరములబలహీనత, అజీర్తిపిటిచే ఎక్కువగా బాధపడుచుంటిని. ఎంతోడబ్బు ఖర్చుపెట్టి పత్రికలలో ప్రకటితమైన అన్నిమందులను సేవించితిని. అయితే మీఈస్టువైట్ బిళ్లలు మాత్రము అద్భుతమైనవి. ఒకసంవత్సరమునుండి ఈ బిళ్లలను కొనుచున్నాను. ఇంతకుముందు బ్రెడ్ వెన్నకూడా తిని జీర్ణించుకొనలేక యుంటిని. ఇప్పుడన్నమో ఏపదార్థమునైనను తినగలను. నాబరువుకూడా హెచ్చినది. పటుత్వముతో ఒక నూతనస్త్రీనైనాను.

విపపడిసెముతో కష్టపడు నాకు, నా 12 ఏండ్లబిడ్డకు అద్భుతమైన గుణము చూపినది. పడిసెము ప్రారంభించిన తక్షణమే బిళ్లలను సేవింతుము. బస్సు, రైలుప్రయాణములలో జబ్బుగానున్న ఈబిళ్లలను సేవించి పీటిసామర్థ్యమును రుజువుపరచినాను.

గర్భిణీస్త్రీ యొకతె రొమ్ముమంటతో బాధపడుచుండ దీనిని సేవించెను. ప్రసవమందుండు ఏవస్తువు లేకపోయినను ఈబిళ్లలు లేకుండయుండజాలరు. నా స్నేహితురాలు ఒక లేడీడాక్టరు ఈబిళ్లలను పరీక్షించి పీటి గుణమును నాతో చెప్పినది. మీబిళ్లల సామర్థ్యమును ఈవిధముగా ఒకరినుండి మరొకరికి అందజేయుచున్నాము. నాకు క్రొత్తటోపి లేకున్న మానెగాని మీ బిళ్లలు మాత్రము లేకుండయుండజాలను. ఇట్లు,

మిసెస్ ఎన్. జి. (Mrs. N. G.)

అయ్యా, మీ రెండువైట్ బిళ్లలు అద్భుతమైనవని నెయిపుడు మీరాలు ఇరువురాయనున్నాను. నరములబలహీనతతో బాధపడుచుండెను. రోజులు గడిచినకొలదీ నుంటెను. 4 సీసాల బిళ్లలను సేవించుటకు పూర్తిగా గుణమైనది. నాస్నేహితులందరికి నీవిధముగా మీమందును క్రొత్తగా హెచ్చించుచున్నాను. నొప్పులను నివారించుటకు నిర్యుక్తించుచున్నాను. ఇట్లు, మిసెస్ ఎ. (O.)

రహస్యము

బి, కబిజన్ భారతదేశము నందు బొడ్డు సంబంధమైన ఆడ్డ, గట్టు దాడ్డ దలబోటిమీద ఇతర బాధలకు సంబంధిస్తైన మందు దినములు శాస్త్రోక్తముగా కలుపబడినవి. వర్ణనలతో మంచిపేరును సంపాదించుటకు ఇదియే రహస్యాలోచనము, అత్యల్పశాతములో గుణమును చూపు బాబిల్ అన్న కష్టపైనదేగ ప్రథమస్థానము.

గుణము లేకున్న డబ్బు ఇవ్వబడు

"గుణము లేకున్న డబ్బు ఇవ్వబడును" అనువరమును మీ తెల్పబడిన అంగీకరించినాలో లేకున్న ఇప్పుడైనా అంగీకరించుడు. మీ ఆరోగ్యము పడిన, నమ్మదగినట్టి, తలనొప్పి, వాతరోగము ఇత్యాదులకు బాధపడుచున్న పీటియందు పడ్డనైనా లేదా ఫ్లూరులోనైన ఆక్టపైట్ బిళ్లల కీపు నొకటిపిలిపించుడు, అందులో కనుగొనదగినతెగ సేవించుడు, మీకు తృప్తిగలుగు పక్షమున ఉత్తరమొక్కటి వ్రాయుటతో మీ డబ్బు మీకు వాపసు ఇవ్వబడును, ఇర్వింగ్స్ ఈస్టువైట్ బిళ్లలు అందరు కొనుగోలుపడ్డ, స్టోర్లలో దొరకును.

టోకు మార్కెట్సుస్థానములు:
ఇర్వింగ్స్ ఈస్టువైట్ లిమిటెడ్, బాత్ పట్టు-ఇంగ్లాండు.

No 9



అఖిలభారత ఆయుర్వేద సమ్మేళనములలో
నేకసార్లు ప్రథమబహుమతులు పొందిన ఫార్మసి

ఏ ది?

శ్రీ సంజీవని ఆయుర్వేద ఫార్మసి (రిజిస్టర్డు)

హెడ్ ఆఫీసు:—భీమవరం పి॥ గో॥ జిల్లా.

"కీర్తిగాను వుచితం."

నిరుద్యోగసమస్య పరిష్కరింపబడినది

మంచి అభివృద్ధి, క్రమపరిపాలన, నిశ్చలమైన ధరావతులు, సమస్త సౌకర్యములుగల జీవితభీమా కంపెనీకి ఆంధ్రదేశమందంతటా ముఖ్యకేంద్రములందు మంచి పలుకుబడిగల ఏజంట్లు కావలెను సత్వర అభివృద్ధి, ధారాళమైన వర్తులు.

ది ట్రస్టు ఆఫ్ యిండియా ఎష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్,
పూనా.

వివరములకు:—కె. వి. సుబ్బయ్య, చీఫ్ ఏజంటు
యస్. టి. నెం 38 రు. మున్సిపల్ మార్కెట్టు, బెజవాడ.

ఆఖరు 5 వ వారము

శ్రీదుర్గాకళామందిరము

బెజవాడ.

7-1-42 బుధవారం
మొదలు

ప్రతిభావారి అపూర్వ విచిత్రచిత్ర

పార్వతీ కళ్యాణము

తెలుగు టాకీ

కాంతకుమారి, జి. రాధాకృష్ణయ్యగారు, జి. శేషాచలంగారు, యస్. వెంకటగిరి.

ఇందుతో ప్రస్తుతము జరుగు యుద్ధరీలులూడా తెలుగులో ప్రదర్శించబడును.

CHEMICALS
MINERALS & FERTILISERS
R. S. KOTHARY & Co.
Post. Box. 630. CALCUTTA. PHONE-B.B.562

ఆర్షరసాయనశాల

ముక్త్యాల (కృష్ణా)

మా ప్రసిద్ధౌషధములనుఒకసారివాడియాడుడు:

1. అభ్రకభస్మము(అమృతమువంటిది)
2. వసంతకుసుమాకరము (ప్రమేహములకు పెన్నిధి)
3. మహాసూతికాభరణము (బాలింతలకు పరమౌషధము)
4. సువర్ణ సుందరరసము (సర్వ మేహములకు సంజీవి)
5. క్షీరబలాతైలము (వాతరోగములకు వజ్రాయుధము)
6. మహా సూర్యావర్తి (పైత్యరోగాలను పారదోలును)

ఇంకా సమస్తాయుర్వేదౌషధములు దొరకును. స్వయముగా వచ్చిగాని, ఉత్తరప్రత్యుత్తరములద్వారాగాని సలహా పొందవచ్చును.

Consulting Physician:—
ఆయుర్వేదభూషణ నెం. 6.
వేటూరి శంకరశాస్త్రి, ఎ.ఎం.ఎ.సి.

శతకమంజరి ప్రాచీన తెలుగు శతకములు వెల రూ. 1-0-0. భక్తిసంపుటము. ప్రాచీనశతకముల శ్రోధీకరణము. ఆంధ్రగ్రంథమాల, 7, తంబుశెట్టివీధి, మద్రాస్.

కావలెను

పారిశ్రామికప్రవీణులుగా శిక్షణ బడయబడు నుద్యోగైనవారు కావలెను. శిక్షణపొందకాలమున శీఘ్ర మిన్వబడును. ది 0-1-[illegible] లోపుతో వ్రాసుకొనుడు:-బాక్సు నెం. 4/3[illegible] C/o ఆంధ్రపత్రిక, మద్రాసు.

కూలివారు కావలెను

కర్కరాయిని త్రేవ్వుటకు తెండుసేటముంది కూలివారు కావలెను. రోజుకూలి 8 అణాలు. పనికి గడ్డపలుగు, పార, మట్టిగట్టు వుండవలెను. పనిజేయు స్థలము: నెల్లూరుజిల్లా, సూళ్లూరుపేటకు తూర్పు 7 మైళ్లలో అటకానితిప్ప గ్రామము.

డాక్టరు అమృతం కోటయ్యనాయుడు,

టెండరు నోటీసు

మద్రాసు సీరం ఇన్‌స్టిట్యూట్‌నకు పశువుల తిండి, జంతువులు మొదలైనవి సరఫరా చేయుటకును, మద్రాసు సీరం ఇన్‌స్టిట్యూట్ నుండి కదలివేయబడు పశువులను కొనుటకును ది 1942 సం॥ జనవరి 30-వ తేదీ మధ్యాహ్నము గం. 12 లవరకు దిగువ సంతకముచేసిన వారివే సీల్డు టెండర్లుతీసికొనబడును. టెండరు మరతులు వివరములను తెల్పు టెండరు నోటీసు, కావలసిన సరకుల వివరముల పట్టీతో టెండరు ఫారములు మొదలైనవి దూప్లికేటుగా రు. 1 కి దిగువ సంతకము చేసినవారి వద్ద దొరకును. ఎట్టి సందర్భములో నైనను యీ సొమ్ము తిరిగి వాపసుచేయబడదు.

సీరం ఇన్‌స్టిట్యూట్, పరంబూరు పోస్టు, మద్రాసు, 3-1-42. } యల్. ఎ. శర్మ, సూపరింటెండెంటు

నోటీసులు

మద్రాసు స్మాల్ కాజు కోర్టు
సూటు నెం. 7980/41

వాది:—యస్. అబ్దుల్ హాక్,

ప్రతివాదులు:—1. ముత్యాలచెట్టి, 2. మురుగరెడ్డి.

చిత్తూరుజిల్లా, చెదలూరు గ్రామంలోని ప్రతివాదులకు,

ఇందుమూలముగా తెల్పునదేమనగా రు. 88-8-0 లకు నీపైనవేసిన సదరు దావా 8-1-42 తేదీ 3-వ జడ్జిగారి యెదుట విచారణకు వాయిదా వేయబడినది. సదరు తేదీ మీరు హాజరుకానిచో దావా మీపక్షమున తీర్మానింపబడును.

పి. వి. చారీ, వాది తరపు అడ్వకేటు.

కనిగిరి డి॥ ము॥ కోర్టు
మైలు అపీల్ నెం. 586/41 రు

వాదిగారు:—వెంకటగిరి రాజాగారు,

ప్రతివాదులు:—1. గంపా వెంకటసుబ్బయ్య, 2. ఆ వెంకట్రామయ్య, 3. ఆ నారాయణ.

కరణీకము సర్వీసు యినాంబల్లివల్లె క్విడ్రెంటు బాకీ 1347, 48, 49 పసలీల బాకీ రు. 119-8-9 లకు దావా చేశినందుకు వాయిదా 15-1-42 అయివున్నది. ఆ రోజు పగలు 11 గంటలకు ప్రతివాదులు కోర్టులో హాజరు కానంతట పక్షోక్షమున తీర్మానించబడును.

కనిగిరి, 5-1-42 } జె. రామనాథశర్మ, వాదిగారి వకీలు.

బెజవాడ సబుకోర్టులో
S. C. 223/1941.

వాదిగారు:—శ్రీ రాజా వాయని వెంకటరంగారావు బహద్దరు జమీందారుగారు సాకిన్, మునగాల.

ఎదిరి

ప్రతివాదులు:—1. మరింగంటి భట్టరాచార్యులు, 2. యీ లక్ష్మణాచార్యులు, 3. యీ వేదాంతాచార్యులు సాకిన్, నందిగామతాలూకా, ఆకుపాముల శివారు నరసింహపురం.

ఈ నెంబరు వాదిగారిపేర, ప్రతివాదులు ది 3-8-1938 తేదీన వ్రాయించి యిచ్చిన ప్రాంశరికోటు బాకీని బట్టి రు 389-2-0 లకు యీ నెంబరున దావాను దాఖలుచేసినందున, సదరు దావాను తీరువరకు సదరు హిరోర్టువారు ది 22-1-1942 తేదీకి వాయిదా వేసినారు. గనుక ప్రతివారులకు ఆక్షేపణలు వున్నయెడల సదరు తేదీన పగలు 10 గంటలకు సదరు కోర్టుకు హాజరై తెల్పుకొనవలెను. లేనియెడల మీ పక్షోక్షమందు ఎక్సుపార్టీగా తీర్మానించబడు నని యిందువల్ల తెల్పుకొనేది.

తుర్లపాటి వెంకటేశ్వరరావు,
5-1-1942. వాదితరపు అడ్వకేటు.

గంటల పంచాంగం

శ్రీ వృష నం॥ పుష్య బ పంచమి
1942 సం॥ జనవరి 7 బుధవారం
బు॥ పం రా 11-16 పుబ్బ తె 4-41 వర్జ్యం
ప 12-44 మొ 2-16 కు.
బ॥ షష్ఠి జనవరి 8 గురువారం
గు॥ మ రా 10-16 ఉత్త తె 4 11 వర్జ్య
ప 11 44 మొ 1-18 కు

ఆంధ్రపత్రిక
1942 సం॥ జనవరి 6-వ తేది
మంగళవారము

ధరల కంట్రోలు

"ధరలు ఇపుడు తగ్గుచున్నవి. జనవరి ఆఖరుకు పంటల కాలము ముగియు వరకైనా, ఈ తగ్గుదల ఇంకను సాగునట్లే కనుపించుచున్నది. అందుచేత, అంతవరకును వేచియుండి ధరలకంట్రోలు విషయమున అప్పటి సందర్భములను బట్టి చూచుకొనుటకు నిశ్చయించుకొంటిమి" అని మదరాసు ప్రభుత్వమువారు గావించిన ప్రకటనను గాంచినపుడు, దేశమునందలి పరిస్థితులను వారు గుర్తించుచుండిరాయను సంశయము గలుగును. మదరాసునందు అధికారులొకవైపున నీ ప్రకటనను గావించుచున్న సమయముననే, బెజవాడవంటి నగరమున, పాటకజనులు, ఆహారపదార్థముల ధరలు విపరీతముగ పెరిగిపోవుటచే భరింపలేక, బహిరంగముగ దోపిడులను సాగించుచుండిరి. జిల్లా అధికారులు, అతికష్టముమీద అల్లరులను ఉపశమింపజేసి, శాంతిరక్షణకొరకు 144 సెక్షనును ప్రయోగింపవలసివచ్చినది. ఇట్టి అలజడి ఒక్క బెజవాడయందే కాదు. రాష్ట్రమునందు గల ప్రతిపట్టణమునందునుగూడ, పరిస్థితులించుమించు యిటులనే యున్నవి. 144 సెక్షను, తాత్కాలికముగ అల్లరుల నణచుటకు తోడ్పడవచ్చును. కాని, పాటకజనుల ఆకలి మంటల చల్లార్చి, శాంతిని చేకూర్చుటకు, అధికారులు ఇతరపద్ధతుల చూడవలసి యున్నది.

ఇందుకు ధాన్యపుధరలకంట్రోలు ఒక్కటే మార్గము గాదు. ప్రభుత్వమువారు దెలిపినటుల ధాన్యపు ధరలిపుడు తగ్గినవి. రైతులు కిస్తీలు చెల్లింపవలసియున్న మరి మూడు నెలలవరకును, పంటధాన్యమంతయు బజారులలోనికి వచ్చి పడుచుండును. ఈ దేశమునందలి వ్యవసాయకులం దత్యధికభాగము చాల చిన్న రైతులు. కుటుంబపోషణకు కావలసిన దానికంటె వీరికి మిగులుపంట సరకు అత్యల్పము. ప్రభుత్వమువారి శిస్తులకును, ఇతర ఆవశ్యకతలకును వారిపుడు తనుసరకును అమ్ముకొనక తప్పదు. ఇపుడు ధాన్యపు ధరలకు కంట్రోలు నేర్పరచుచుండో రైతులకు, సహజ మగు ధరలు రాకుండ నష్టపరచినవారయ్యెదరు. నిజముగ ప్రస్తుతమున్న ధాన్యపుధరలు, ఆర్థికమాంద్యమునకు పూర్వపు 1929 సం॥పు ధరలకంటె హెచ్చుదులే. ఆసమయమున న్యాయమైనవిగ పరిగణింపబడిన ధరలు, ఇపుడు "విపరీతమై"నవని యెవరును చెప్పజాలరు.

రైతుధరలు "విపరీతముగ" హెచ్చకపోయినను, పట్టణములయందలి బియ్యపుధరలు మాత్రము చాల హెచ్చినవి. డెల్టాప్రాంతములకు దూరముగనున్న పట్టణము యందు, తగినంత సరకును దిగుమతి చేసుకొనుటకు వాగెనుల నష్టములు లేకపోవుటచే — ధరలు మరింత యధికమగుచున్నవి. ఇట్టి పరిస్థితులలో రైతులకు అన్యాయము జరుగకుండ— ప్రజలకు సబబైన ధరలకు ఆహార పదార్థముల నందజేయుటకు మార్గాంతరముల నన్వేషించుట ప్రభుత్వమువారి కర్తవ్యము. అధికారులు, రైతులనుండి బజారుధరలకు ధాన్యమును కొని, పట్టణములయందు బియ్యపు డిపోల నేర్పరచి, అసలు వెలలకు, పేదతరగతి ప్రజలకు విక్రయించుటకు యేర్పాటులొనర్చు పద్ధతి నీ సందర్భమున ప్రభుత్వమువారాలోచింపవచ్చును. పురపాలకసంఘములను, ఇతరప్రజాసంస్థలను గూడ ప్రభుత్వమువారిందుకు ఉపయోగించుకొనవచ్చును. ఈ పద్ధతి, గత మహాసంగ్రామానంతర మేర్పడిన పరిస్థితులలో బాగుగ పనిచేసెను. నేడు గూడ మరల నా పద్ధతి నెందుకవలంబింపరాదు? జనవరి నెలాఖరు వరకును చూచుచు నూరకొనవలసిన యవసరమేమి? అంతవరకును పాటకజనులీ విధముగ అవస్థలు పడుచుండవలసినదేనా?

మహిళా మహాసభ

"ప్రత్యేకం స్త్రీలసమస్యలూటూ లేదు. పున్నదల్లా సంఘసమస్యే. సంఘంలో స్త్రీలూ పురుషులూ సమానభాగస్వాములు. స్త్రీల సమస్యలు పురుషులకు సంబంధించినవి. పురుషుల సమస్యలు స్త్రీలకు సంబంధించినవి. స్త్రీలు చట్ట సంబంధమైన హక్కులు కోరుతున్నారంటే అందువల్ల కలిగే లాభం స్త్రీల కొక్కరికే కాదు. మనం భవిష్యత్తును గురించి మాట్లాడినప్పుడు స్త్రీల భవిష్యత్తును గురించే మాటాడటం లేదు. స్త్రీలకు పురుషులకూ సమాన హక్కులు, సమాన బాధ్యతలు వుండే సంఘాన్ని గురించి యోచన చేస్తున్నాం." అంటూ అఖిలభారత మహిళాసభ నిర్వహకురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిటుగారు మహిళాసభయొక్క వుద్దేశాన్ని చక్కగా వివరించారు. మహిళా సమాజాలు, మహిళా సభలు కేవలం స్త్రీలకు సంబంధించినవే నని, అంతేకాకుండా పురుషులకు ప్రతికూలమైన వనీ కొంత అపోహ దేశంలో కొందరు స్త్రీ, పురుషుల మనస్సుల్లో వ్యాపించి వున్నమాట వాస్తవం. శ్రీమతి విజయలక్ష్మి గారి ప్రకటనపిమ్మట ఇలాంటి అపోహ కెంతమాత్రం అవకాశం లేదు. స్త్రీజనాభ్యుదయం పురుషులకు గానీ, పురుషుల అభివృద్ధి స్త్రీలకు గానీ ప్రతికూల మని భావించడంకంటె అవివేకం వుండబోదు. ప్రస్తుతం మన సంఘంలో స్త్రీలకు కొన్ని విషయాల్లో పురుషులతో బాటు సమానహక్కులూ, బాధ్యతలు లేకపోవటం చాతనూ, అవిద్య, అజ్ఞానం పురుషుల్లో కంటె స్త్రీలలోనే అధికంగా వ్యాప్తమై వుండటంవల్లనూ స్త్రీసంఘాలు ప్రత్యేకం పని చేయవలసిన అవసరం ఏర్పడ్డది. ఈ స్త్రీజనోద్యమాన్ని సృష్టించి, ఆదరించినవారు కూడా చాలావరకు విశాలహృదయులైన పురుషులే అనుమాటను మరువరాదు.

కాకినాడలో జరిగిన అఖిలభారత మహిళా సభలో తరుణవయస్కులగు యువతీమణులు ఎక్కువగా పాల్గొనడం సంతోషించదగిన విషయం. మహిళా మహాసభవల్ల భారతస్త్రీలకు నిజమైన ప్రయోజనం కలగాలి అంటే పూర్వకాలపు మహాసభ కేంద్రాలు ఏర్పాటై, దేశం అంతటా ఈవుద్యమం వ్యాపించాలి. అంతేకాక, కేవల సిద్ధాంత ప్రతిపాదనలతో తృప్తిచెందక వాస్తవిక దృష్టితో నేటిసమస్యలను ఎదుర్కొనటానికి ప్రయత్నించాలి. ప్రస్తుతం భారతదేశాన్ని కలవరపెట్టుతూవున్న ఆపదను పరికించి, కాకినాడ మహాసభవారు అఖిలభారతమహిళా స్వచ్ఛంద సేవికాదళాన్ని నిర్మాణం చేయటానికి నిశ్చయించడం చాలా సమంజసమైన పని. యుద్ధంవల్ల భారతదేశంలో ఏర్పడబోవు భయానక పరిస్థితుల్లో ఇలాంటి స్వచ్ఛంద సేవికాదళాల ప్రయోజనాన్ని అతిశయించి చెప్పటానికి వీలు లేదు. బ్రిటను, రష్యా, చైనా మొదలైన దేశాల్లోవలె భారతదేశపు మహిళలుకూడా వీరవారీరులు అనేవేమి నిరూపిస్తూ రని విశ్వసిస్తున్నాం.

అ. భా. కాం. సంఘసభలో అంతరాత్మనుబట్టి వోటుచేయవలెను

"నేను కాంగ్రెసును వదలివేయలేదు"

బార్డోలీ తీర్మానమువై గాంధిమహాత్ముని ప్రసంగం

సత్య, అహింసలతో కాంగ్రెసు సేవాశయము

బార్డోలీ, జనవరి 5:—

"నేను కాంగ్రెసును వదలివేయలేదు. కాంగ్రెసుకు నాకు వెనుకటి సంబంధమే యిప్పుడును ఉన్నది. అహింసకు సత్యమునకు అనుగుణముగా కాంగ్రెసుకు సేవచేయవలెనని నేను కోరుతున్నాను. అ. భా. కాంగ్రెసుసంఘ సభ్యులు వార్ధాసమావేశంలో తమ అంతరాత్మల కుచిత మని తోచినరీతినే వోటుచేయవలెను."

అంటూ నిన్న బార్డోలీ యందు జరిగిన గుజరాతు కాంగ్రెసు వర్కర్లసభలో గాంధిమహాత్ము డుపన్యసించెను.

ఈసభకు మహాత్మగాంధి, వల్లభాయిపటేలు, రాజేంద్రప్రసాదు, ఆచార్య కృపాలిని, డాక్టరు ప్రఫుల్ల చంద్రఘోషుగార్లు మొదలైనవారు వచ్చారు. ఈసభకు వల్లభాయిగారధ్యక్షత వహించారు. ఈసభలో మహాత్ముడుమాట్లాడుచుయీలాగు చెప్పాడు.

"బార్డోలీ తీర్మానముల గురించి నా అభిప్రాయం యెలావున్నప్పటికీ ఈనెల 15 వ తేదీమంచి వార్ధాలో జరుగనున్న అ. భారత కాంగ్రెసు సంఘ సభలో బార్డోలీ తీర్మానమును గురించి చర్చ జరిగినప్పుడు ఆ సంఘ సభ్యులందరు తమతమ అంతరాత్మలకు ఉచితమని తోచినరీతినే వోటు చేయవలెను. నేను కాంగ్రెసును వదలివేయలేదు. కాంగ్రెసుకూ నాకూ వెనుక యెటువంటి సంబంధం వుండేదో అటువంటి సంబంధమే యిప్పుడు కూడావుంది. నేను కాంగ్రెసుకు సేవకుడు. అహింసకును సత్యమునకును అనుగుణంగా కాంగ్రెసుకు సేవచెయ్యవలెనని నేను కోరుతున్నాను. బ్రిటనువారితో కరస్పర్శచేయుటకు కాంగ్రెసువారిప్పుడే కొద్దిగా అవకాశమును కలిగించారు. దేశీయులందరు ఆయుధములను ధరించి యుద్ధానికి వెళ్లవలెనని రాజగోపాలాచారిగారు చెబుతున్నారు. అందరికీ కూడా యిటువంటి అభిప్రాయమే వుందని నేననుకొను.

కాంగ్రెసువారిప్పుడు ప్రజలలో కలిగిన భీతిని తొలగించడం వారికి ముఖ్యకర్తవ్యమై వుంది. గనక వారిని నేనిప్పుడు చెరసాలలకు పంపించను. వారు నిర్మాణకార్యక్రమము జరుపుతూవుండవలెను." అనిమహాత్ముడనెను

"మనకిటుపైని యింకా చాలా కష్టాలు కలుగుతాయి. మనబాధ్యతలు చాలా అధికమవుతాయి. దొరతనంవారి బాధ్యతలు చాలా హెచ్చుగావున్నందున వారు మనకు సహాయంచెయ్యలేరు. మన కర్తవ్యమును మనమే నిర్ణయించుకోవలెను" అని వల్లభాయిగారన్నారు. (అ. ప్రె.)

* *

శంకరరావు దేవుగారి ప్రకటన

బొంబాయి, జనవరి 5:—

శంకరరావుగారీలాగు వక ప్రకటనచేశారు. "బార్డోలీలో భారతకాంగ్రెసు కార్యసంఘసభ ముగిసినవెంటనే నేను బార్డోలీ నుంచి ఖాండేషు వెళ్లవలసివచ్చింది. బార్డోలీ తీర్మానమునుగురించి రాజేంద్రప్రసాదు వల్లభాయి పటేలుగార్లు మొదలైనవారు చేసిన ప్రకటనను నేను నేడే పత్రికలలో చదివాను. దీనిలో వీరు వెల్లడించిన అభిప్రాయములతో నేను పూర్తిగా యేకీభవిస్తున్నాను. సంపూర్ణ అహింసయందు నాకు గట్టినమ్మకం వుంది. గనుక యుద్ధాల కన్నిటికీ నేను ప్రతికూలుడనే. ఈ యుద్ధానికికూడా నేను ప్రతికూలుడనే. ప్రపంచంలో శాంతి స్వాతంత్ర్యము అహింసవల్లనే కలగవలెనుగాని దౌర్జన్యంవల్ల యెన్నటికీ కలగవని నేను గట్టిగానమ్ముతున్నాను. (అ. ప్రె)

* * *

శ్రీమతి సరోజనీదేవిగారి ప్రకటన

దక్కను హైదరాబాదు, జనవరి 4:—

బార్డోలీ తీర్మానమునుగురించి శ్రీమతి సరోజనీదేవిగారీలాగు వక ప్రకటనచేశారు:—

"పత్రికలవారు బార్డోలీ తీర్మానాలను ప్రకటించడంలో ప్రజలకు దురభిప్రాయమును కలిగించే శీర్షికలను పెట్టినందున ఇండియాలోను యితర దేశాలలోనుకూడా ప్రజలలో అనవసరమైన కలవరం కలిగింది.

బొంబాయి తీర్మానంలోని విషయములనే చాలా స్పష్టంగా బార్డోలీ తీర్మానంలో కార్యసంఘంవారు మళ్లీ వివరించారు. దీనిలో కొత్తవిషయా లేవీ లేవు.

స్వరాజ్యమును లభించుటకు మహాత్ముని అహింసావిధానంతప్ప నిర్ధారణమైన మరియొకమార్గ మేదీలేదు. అని కార్యసంఘంవారు మళ్లీ స్పష్టంగా చెప్పారు. స్వరాజ్యం నిమిత్తం పనిచేయుటకు నిశ్చేకయుతమును ధైర్యయుతమును అమూల్యమునైన పద్ధతి యిది ఒక్కటే.

ఆలాయితే యుద్ధవిషయంలో దొరతనంవారికి కాంగ్రెసువారు సహాయం చేయడమునకు తగిన పరిస్థితులనుకల్పి దొరతనంవారు కలిగిస్తే కాంగ్రెసువారు సహాయం చేస్తారనే వాక్యంకూడా యీతీర్మానంలో వుంది. ఈ మరతా చాలా అయితే గియితేలో తూగుడివుంది. అవన్నీ జరుగుతాయో లేదో, యెప్పుడు జరుగుతాయో తెలియదు. ఈ విషయంలో కూడా వ్యక్తులకు స్వాతంత్ర్యం వుంది. అహింసయందు సంపూర్ణవిశ్వాసంగల స్త్రీలు పురుషులు యుద్ధంలో సహాయం చేయడానికి కంగీకరించనియెడల వారు సహాయం చెయ్యనక్కరలేదు.

కాంగ్రెసును గాంధిమహాత్ముడు యెన్నటికి కూడా పూర్తిగా వదలివేయడు. గాంధిమహాత్ముని కహింసా సిద్ధాంతమే ముఖ్యతమమైనది. యుద్ధంలో కాంగ్రెసువారు సహాయం చెయ్యడానికి మహాత్ము డంగీకరించజాలడు. ఈ విషయంలో బొంబాయి తీర్మానమునకు మహాత్ముడు చేసిన వ్యాఖ్యానమును కార్యసంఘ సభ్యులు అంగీకరించినందుగ గాంధిమహాత్ముడు తాత్కాలికంగా కాంగ్రెసు నాయకత్వమును వదలడం న్యాయమే.

ప్రపంచంలో యిటుపైని యుద్ధాలు జరగనేకూడదన్న దృఢసంకల్పమును మహాత్ముడు వెల్లడిస్తున్నాడు. అతులకొలదిప్రజలు హతులగుటకు కారణములన్నూ తాత్కాలికములన్నూ అయిన యుద్ధసంక్షోభముల దారుణకృత్యములు మొదలైనవి. మహాత్ముని అహింసాసిద్ధాంతం అతిసుందరమైన అమరజ్యోతి. ఇది విశ్వమానవసంఘమునకు విముక్తిని ఆశను కలిగిస్తుంది. మహాత్ముడు త్రికాలవేది. అతనివాక్యములు భావిఫలసూచకములు యీవాక్యము నూతన ప్రపంచమునకు మూలాధారములు. ఇప్పుడు జరుగుతూవున్న ఈఅంతరప్రళయం ముగిసిన పిమ్మట్యీ మహాశ్మశానములోనుంచి నూతనప్రపంచం వుత్పన్నమవుతుంది. కాంగ్రెసుకు గాంధిమహాత్ముడే సృష్టికర్త. కాని మహాత్ముడుకులపర్వతము యొక్క ఉన్నతోన్నత అగ్రమునందుఆత్మస్వరూపుడై విహరిస్తున్నాడు. యెప్పుడు విహరిస్తూవుంటాడు. కాంగ్రెసువారందరు కూడా అస్థానమునకుచేరడం ఎన్నటికికూడా జరగదు. స్వతంత్రమార్గమున కాంగ్రెసువారును నుంచనజేయుటకు మహాత్ముడు అమరజ్యోతిగా పనిచేస్తున్నాడు ఈజ్యోతి స్వరూపము మహాత్మున కెన్నటికి తొలగదు. (అ. ప్రె)

సంపూర్ణ స్వాతంత్ర్యంము ధ్యేయం

ఎడ్వర్డుథాంసనుగారికి జవహరలాలుగారి జబాబు

బొంబాయి, జనవరి 5:—

డాక్టరు ఎడ్వర్డుథాంసనుగారు జవహరలాలుగారికి పంపిన విజ్ఞప్తినిగురించి జవహరలాలుగారు లండనులో డెయిలీహెరాల్డు పత్రికకు యీరీతిగా వక స్టేటుమెంటును పంపారు.

"థాంపసుగారు నాకు ముఖ్యస్నేహితులు ఇండియాలో స్వపరిపాలనమే రష్యనవలెనని వీరు ముఖ్యంగాకోరుతున్నారు. దీనినిగురించి బ్రిటనులో చాలా ప్రచారం చేస్తున్నారు. కనుక వీరి పలహాను గురించి నేను ముఖ్యంగా ఆలోచించక తప్పదు. థాంపసుగారు లండను డెయిలీ హెరాల్డు పత్రికకు వ్రాసిన వుత్తరములో ఇండియాలోని నిజస్థితిని గురించి యేమీ వ్రాయలేదు. గత రెండేళ్లలోను ఇండియా మొదలైన అన్ని దేశాలలోను పరిస్థితులు చక్కలి అధికంగా మారుతూవుండటంవల్ల ప్రజల అభిప్రాయంలో కూడా గొప్పమార్పులు కలిగాయి. ఇది యదార్థస్థితి నిజమైనమూలాధారం. దీనినందరూ అంగీకరించక తప్పదు. పురాణాలలో తెలుపబడిన సన్యాసులవలెను వనవాసులవలెను మేమిప్పుడు పని చెయ్యడంలేదు. నేటి యథార్థస్థితికిన్నీ రేపటి యథార్థస్థితికిన్ని అనుగుణంగా పనిచేయడమునకే మేమిప్పుడు ప్రయత్నిస్తున్నాము. బ్రిటను దొరతనంవారిప్పుడుకూడా నిన్నటి స్థితిలోనేవున్నారు. ఆస్థితి యిప్పుడు లేదన్నవిషయమును వారు గుర్తించడంలేదు. ఒక్క యిండియా విషయంలో మాత్రమేకాకుండా తక్కిన అన్ని విషయాలలోను కూడా బ్రిటను కొరతనంవారు పాత పద్ధతులనే అనుసరిస్తున్నారు. ప్రపంచం ముందుకు సాగిపోతూవుంది. బ్రిటిషు దొరతనంవారు వెనుకబడిపోతున్నారు. ఇప్పుడు యుద్ధంలో జయం కలగడానికి నూతనములైన సంగ్రామపద్ధతులు నవలంబించక తప్పదు. తక్కిన అన్ని ముఖ్య సమస్యల విషయంలోను కూడా యింతే. యుద్ధానంతరం ప్రపంచంలో మేము కోరుతున్న శాంతి యేర్పడవలెనంటే కష్టాలకు సమీపమగూడదు. సాహసంతో ముందంజ వేయవలెను. పాతపద్ధతులను పరిశీలించిపోక మానవు. వాటినే అనుసరిస్తున్నవారికి కూడా శైథిల్యమనే అంటువ్యాధి తగులుతుంది."

"బ్రిటను దొరతనం వారిని లెక్క చేయకుండా భారతీయులు ముందుకు పోవలెను" అని థాంపసుగారు వ్రాశారు. ప్రస్తుతము మేమేమి చెయ్యవలెనో యితడు స్పష్టంగా తెలుపలేదు. నిరంకుశప్రభుత్వంవారు ఇండియాను పూర్తిగా బంధించివేశారు. భారతీయులు చేయదలచిన ప్రయత్నాలన్నిటిని ప్రభుత్వమువారు ప్రతిఘటిస్తూనేవున్నారు. ఇండియాకు పూర్ణస్వాతంత్ర్యం లభిస్తేనేగాని భారతీయులు సమర్థతతో పనిచేయజాలరు. మహాత్ముడు బార్డోలీ తీర్మానంవల్ల కాంగ్రెసుతో సంబంధము పూర్తిగా వదులుకున్నాడన్న దురభిప్రాయం లండనుపత్రికల కథికంగా కలిగినట్లు కనబడుతోంది. ఇది యెంతమాత్రంనిజంకాదు. కాంగ్రెసును మహాత్ముడు వదలలేదు, వదలడు. భారతీయుల మనస్సును హృదయమును చెల్లడించగలవాడు. మహాత్ముడొక్కడే. కొన్ని విషయాలలో యితరులకుకూడా మహాత్మునకు కాంగ్రెసువారికి అభిప్రాయభేదాలు కలిగాయి. అలాటివి యిటుపైనికూడా కలుగవచ్చును. మహాత్ముడు కాంగ్రెసుకు నాయకుడుగా వుండడం గొప్పఅదృష్ట మని కాంగ్రెసువారందరు నమ్ముతున్నారు. కాంగ్రెసుకు మహాత్మునకు గల సంబంధము నెవరూకూడా తొలగించలేరు" (అ. ప్రె.)

భారతదేశానికి ఆత్మరక్షణావకాశం ఇవ్వాలి

మాంచెస్టరు గార్డియను హెచ్చరిక

లండను, జనవరి 6:—

ఇంగ్లాండులోని మాంచెస్టర్ గార్డియను పత్రిక "భారతదేశంలోని విషమావస్థ" అను శీర్షికతో యీక్రింది రీతిగా వ్రాసెను:-

భారతదేశం నుంచి వచ్చిన వార్తలను బట్టి చూడగా అచటి రాజకీయ వ్యవహారాలలో విషమావస్థ ఏర్పడినదని తెలియుచున్నది. ఇదివరలో వెనుకటి యుద్ధాలలో భారతీయులను బ్రిటిష్‌వారే రక్షించియున్నారు. కాని ఇప్పుడు భారతదేశంమీదకే జపానువారు రానున్నారు. ఇటువంటి స్వదేశ ప్రమాదావస్థలో భారతీయులు తమకు సంపూర్ణమైన సర్వాధికారాలు యిచ్చివేయవలసినదిగా అడగరు. ప్రస్తుతంవారు కోరేది కొంతఅధికారంమాత్రమే. సంపూర్ణ స్వాతంత్ర్యమును యుద్ధానంతరంయిస్తామని వాగ్దానం చేయవలెనని భారతీయులు కోరుతున్నారు. కాబట్టి ఆరీతిగా వారు కోరుతున్నప్పుడు వారిమాట నిర్లక్ష్యం చెయ్యడానికి వీలులేదు. కనుక ఇంకా వారితో వ్యవహారం పరిష్కారం చేసుకొనకుండా జేరములాడుటవల్ల ప్రయోజనం ఏమిటి?

వారికి మనయందు నమ్మకమును విశ్వాసమును కలుగజేయుటవల్ల మనము చాలా మేలు పొందగలము.

భారతీయులు తమ స్వదేశరక్షణ వ్యవహారాలను తామే చూచుకొనుటకు అవకాశము యివ్వాలి. వారు తప్పక్రోధ త్రోక్కి జాపరే వారిని మనం బంధితులనుగా ఉంచినామని వారు భావిస్తున్నారు. వారికి కలిగిన కష్టనష్టములకు మనమే జవాబుదారులము అని వారు నిందించగలరు. ఆ నిందలు సక్రమమైనవే కానియ్యండి, అక్రమమైనవే కానియ్యండి. వారు మనలనే నిందిస్తారుకనుక భారతీయులు తమ స్వశక్తిసామర్థ్యాలను చూపించి సాధకంచేయుటకు యీఅవకాశం వారికివ్వాలి. యుద్ధానంతరం శాంతి ఏర్పడినతర్వాత వారి దేశానికి కావలసిన రాజ్యాంగ విధానమును వారిలో ప్రముఖులైన మేధావంతులు కలిసి నిర్ణయించుకోగలరు.

* * *

న్యూయార్కు హెరాల్డు ట్రిబ్యూనుపత్రిక

న్యూయార్కు, జనవరి 5:—

అమెరికా సంయుక్త రాష్ట్రాలలో న్యూయార్కు నగరంలో వెలువడుతూవున్న హెరాల్డు ట్రిబ్యూను పత్రికలో ప్రధానవ్యాసంలో బార్డోలీ తీర్మానమును గురించి యీలాగు వ్రాయబడెను.

"యుద్ధసన్నాహాలలో బ్రిటను దొరతనంవారికి కాంగ్రెసువారు సహాయము చేయడమును గురించి భారతకాంగ్రెసు కార్యసంఘంవారిప్పుడు కొంతసుముఖతను చూపించారు. శత్రువులకు పూర్తిగ పరాజయం కలిగిన తరువాత యిండియాకు మంచి రోజులు రాగలవు గనక కాంగ్రెసువారు యుద్ధంలో ముఖ్యంగా సహాయం చేయవలెను.

పాశ్చాత్యులకు గాంధిగారిస్థితి దుర్గ్రాహ్యంగా కనపడవచ్చును గాని యిది గాంధిగారి అహింసా సిద్ధాంతమునకు అనుగుణంగానే వుంది. యుద్ధములు హింసతో కూడినవి గనక యుద్ధములు జరగగూడదు. భారతీయులు యుద్ధంలో సహాయం చెయ్యగూడదు అని గాంధిగారు చెబుతున్నారేగాని బ్రిటిష్‌వారిపట్ల ద్వేషంచేత చెప్పడంలేదు. యుద్ధసమయంలో కాంగ్రెసువారు ఇండియాలో దొరతనంవారికి యిబ్బందిని కలిగించగూడదన్న కారణంవల్లనే గాంధిగారు యితర స్కీములన్నిటిని తిరస్కరించారు. కాంగ్రెసువారు యుద్ధంలో సహాయం చెయ్యగోరేయెడల అందుకు వారికి అవకాశమునిచ్చుటకే గాంధిగారు కాంగ్రెసు నాయకత్వమును వదలేశారు. ఇప్పుడు యుద్ధం యిండియా చుట్టుపట్లనే జరుగుతూ వుండడంవల్ల బహుశా కాంగ్రెసువారు సహాయం చెయ్యవచ్చును. భారతీయులు స్వపరిపాలనకు అర్హులు అన్న గట్టినమ్మకం ప్రపంచంలో అన్ని దేశాలవారికీ బ్రిటిషువారికికూడా కలిగేలాగు భారతనాయకులు యుద్ధంలో సహాయం చెయ్యవలెను."

క్రొత్తరిజిస్ట్రేషను ఐ. జి.

మదరాసు, జనవరి 6:—

మదరాసు ప్రభుత్వం రిజిస్ట్రేషనుశాఖ ఇన్‌స్పెక్టరు జనరలుగా హెచ్. కృష్ణమూర్తిగారు నియమింపబడిరని యీ ఢిగ తెలియుచున్నది.

ఈ ఉన్నత పదవియందు రిజిస్ట్రేషను శాఖనుండి లేక ఇతరశాఖలనుండి ఎవరినో తెచ్చి నియమించకుండా, రిజిస్ట్రేషను శాఖలోనే పని చేయుచున్నవారిని నియమించుటకు యిదియే ప్రథమం. హెచ్. కృష్ణమూర్తిగారు సర్. ఎ. పి. పాత్రోగారి అల్లుడు.

వ్యాఖ్యలు-విమర్శలు

యుద్ధాలు అనేవి యీప్రపంచంలో ఎందుచేత సంభవిస్తాయి? అని కొంచెం తత్వవిచారణచేస్తే రెండుమూడు ముఖ్యకారణాలు కన్పిస్తాయి. సామాన్యంగా ప్రపంచంలో సంభవించే తగాదాలున్నూ హత్యలున్నూ కాంతాకనకములకోసమే ఎక్కువగా జరుగుతూ ఉంటాయి. ఇదిగాక మాటపట్టింపులకోసంగాని, స్వాభిమాన దురభిమానాలవల్లగాని ఒకరినొకరు పొడుచుకొని యుద్ధాలు చేస్తూఉంటారు. సీతా అమ్మవారిని ఎత్తుకొనిపోతే రామరావణ యుద్ధం జరిగింది. రాజ్యాలకోసం అయిశ్వర్యంకోసం భారతయుద్ధం జరిగింది. కోడిపందెములలో మాటపట్టింపులచేత కొట్టుకొని యుద్ధాలుచేసిన రాజులూ ఉన్నారు. స్వమతాభిమానంచేత అన్యమతాలవారిమీద దండెత్తడమూ ఉంది. యుద్ధాలు అనేవి యీప్రపంచంలో ఎందుచేత సంభవిస్తాయి? అని కొంచెం తత్వవిచారణచేస్తే రెండుమూడు ముఖ్యకారణాలు కన్పిస్తాయి. సామాన్యంగా ప్రపంచంలో సంభవించే తగాదాలున్నూ హత్యలున్నూ కాంతాకనకములకోసమే ఎక్కువగా జరుగుతూ ఉంటాయి. ఇదిగాక మాటపట్టింపులకోసంగాని, స్వాభిమాన దురభిమానాలవల్లగాని ఒకరినొకరు పొడుచుకొని యుద్ధాలు చేస్తూఉంటారు. సీతా అమ్మవారిని ఎత్తుకొనిపోతే రామరావణ యుద్ధం జరిగింది. రాజ్యాలకోసం అయిశ్వర్యంకోసం భారతయుద్ధం జరిగింది. కోడిపందెములలో మాటపట్టింపులచేత కొట్టుకొని యుద్ధాలుచేసిన రాజులూ ఉన్నారు. స్వమతాభిమానంచేత అన్యమతాలవారిమీద దండెత్తడమూ ఉంది. అయిశ్వర్యం అనగా వ్యాపారవాణిజ్యాలవల్ల లభించే అయిశ్వర్యం. కనుక యీకాలపు యుద్ధాలు వ్యాపార లాభకాంక్షలవల్ల సంభవిస్తున్న ఆర్థికసమరములేగాని మరొకటి కాదు.

* * *

ఇటువంటి యుద్ధాలలో ముఖ్యంగా ముందుగా అనేకవిధాలుగా తారుమారై భ్రష్టమైపోయేది వ్యాపారం. ఈవిషయం వ్యాపారస్థులు గ్రహించక తప్పదు.

* * *

మలయాస్టేట్సుకు బర్మాకు విశేషంగా లంగీలు సప్లయిచేసేది మద్రాసు వర్తకులు. ఈలంగీలు నేసేటటువంటి నేతపని వాళ్లు చాలామంది మద్రాసులోను, మద్రాసుకు చుట్టుపక్క ప్రాంతాలలోను ఉన్నారు. ప్రస్తుతం మలయా, బర్మారాజ్యాలు యుద్ధరంగాలుగా ఉన్నాయి. అందువల్ల అక్కడ లుంగీలరవాణా ఆగిపోయింది. ఈ నేతపని వాళ్లకు జీవనాధారంపోయింది. పోక తప్పదు.

* * *

మద్రాసులో లుంగీలు నేత నేసేవాళ్లు తిరువల్లిక్కేణిలో సభచేసి తమకు జీవనోపాధి పోయినదనిన్నీ తమకు గవర్నమెంటువారేదైనా సహాయం చెయ్యవలసినదనిన్నీ కోరుతూ ఒకతీర్మానం చేసారు.

* * *

యుద్ధకాలంలో పాత వాణిజ్య వ్యాపారాలు పాడైనా, యుద్ధావసరములైన వస్తుసామగ్రులు గవర్నమెంటుకు చాలా కావలసి ఉంటాయి. ఈనేతపనివాళ్ళచేత గవర్నమెంటువారుయుద్ధావసరమైన నేతపనులు అనేకం చేయించవచ్చు. చాలా అవకాశం ఉంది. సర్కారువారు ఇటువంటి అవకాశాలన్నీ సరిగా వినియోగించడం విజయసాధనంగా ఉంటుంది.

* * *

ప్రస్తుతం మన దేశంలో విద్యార్థులకు పాఠశాలలలోను, కాలేజీలలోను నేర్పే చదువు అష్టకష్టాలుపడి నేర్చించిన తర్వాతి, వాళ్లకు ఉద్యోగాలు సంపాదించాలంటే తిరిగి ఇష్టకష్టాలు పడవలసివస్తోంది. చదువుకోసం పడే అష్టకష్టాలు కాకుండా ఉద్యోగాలకోసం తిరిగి [illegible] కష్టాలు పడుతూ, పడిన శ్రమకష్టాలు [illegible] విద్యాధికులలో ఉపాధులు లేనివాళ్లు అంతకంతకు అధికమవుతున్నారు.

దేశంలో నిరుద్యోగుల సంఖ్య హెచ్చడం దేశానికి అరిష్టం. అందువల్ల ఇందుకు ప్రతిక్రియగా యీ చదువు తగ్గించి, చేతిపనులు, యంత్రసాధన పరిశ్రమలు యువకులకు ఎక్కువగా నేర్పడం మంచిదని గ్రహించారు. తన్మూలంగా వారికి స్వతంత్ర జీవనోపాధులు లభిస్తాయి. అంతే కాకుండా దేశానికి కావలసిన వస్తుసామగ్రులు కూడా వారు తయారుచేస్తారు.

* * *

పరిశ్రమలకు సంబంధించిన విద్యా శిక్షణం చాలా అవసరమని అధికారులు గ్రహించారు. వార్ధాలో గాంధిమహాత్ముడు అటువంటి విద్యాశిక్షణం యీవారకే ప్రారంభించి సాగిస్తున్నాడు. మన గవర్నమెంటువారు మాత్రం యీ యుద్ధసమయంలో యుద్ధాపసరములకోసం యంత్రసాధన నిపుణులను విరివిగా తయారుచేయడం చాలా జరూరుగా జరుగవలసిన పని అన్నారు. అందుకొరకై కొన్నిసంస్థలను అక్కడక్కడ ఏర్పాటు చేశారు.

* * *

శ్రీరామకృష్ణామిషనువారు మద్రాసులో అనేకవిద్యాశాలలను ఏర్పాటుచేసి ప్రజాసేవ చేస్తున్నారు. ఇటీవల మద్రాసులోని త్యాగరాయనగరములో పారిశ్రామికశిక్షణార్థమై ఒక విద్యాశాలను ఏర్పాటుచేశారు. ప్రస్తుతం యుద్ధావసరమైన యంత్రసాధన సరంజామలను ఇక్కడ తయారుచేస్తున్నారు. శ్రీరామకృష్ణపరమహంస పేరిట ఏర్పడిన యీ లోకోపకారసంస్థ యీవిధంగా లోకశాంతికి, యుద్ధ విజయానికి, లోకానికి మార్గదర్శకంగా కృషిచేస్తున్నది. మద్రాసులోని రామకృష్ణ మిషను స్టూడెంట్సు హోమువారి 1941 సం॥ నివేదికలో పై జెప్పిన విద్యాశాఖా ప్రతిష్ఠాపన ముఖ్యంగా చెప్పకోదగిన విషయంగా ఉంది. మద్రాసుప్రభుత్వపు పలహాదారులగు టి. ఆస్టిన్ ఐ. సి. యస్ గారు

జపాను సేనలకు గొప్ప అపజయము

700 మంది హతులగుట

మనిలా వాయవ్యమున యుద్ధఫలితం

జపాను డిస్ట్రాయరు విధ్వంసం, ఒక పెద్దయుద్ధనౌకకు బలమగుదెబ్బ

వాషింగ్టను, జనవరి 5:—

"మనిలాకు వాయవ్యమున స్థావరము చిక్కించుకొన్న అమెరికను ఫిలిప్పైను సేనలు, తమనై దాడివెడలిన జపానుసైన్యమును తరిమివేసెను. జపాను సైనికులు 700 మంది మరణించిరి. అమెరికను ఫిలిప్పైను సైనికుల మరణ సంఖ్య చాలాతక్కువ" అని అమెరికా సంయుక్తరాష్ట్ర యుద్ధశాఖవారు ప్రకటన చేసిరి.

అమెరికను ప్రకటన

వాషింగ్టను, జనవరి 5:—

ఆప్రకటనలో ఇంకను ఈ క్రిందివివరములున్నవి:—

"లూజానులోనున్న సేనలను, ఉత్తరమునుండియు, దక్షిణమునుండియువచ్చి ఒకే మారుగా చుట్టుముట్టవలెనని జపానుయోచించినది. కాని ఉత్తరము నుండియు, దక్షిణమునుండియు వచ్చిన జపానుసేనలు ఒకచోటకలసికొని బలయాకారముగా ఏర్పడెనుగాని తిర్యాతిచూడగా అమెరికను ఫిలిప్పినుసేనలా వలయములో చిక్కుకొనలేదు ప్రస్తుతము మనిలా వాయవ్యమున చేరియున్న అమెరికను ఫిలిప్పినుసేనలను చుట్టుముట్టు ప్రయత్నము ఈ విధముగా విఫలమైనది' రెండు ప్రక్కలనుండివచ్చి దాడిసలుపు అవకాశము భగ్నమగుటవల్ల జపానుసేన లెగుటపడి ఒకేచోటనుండి దాడినెడలెను. ఈదాడి ఫలవంతమగుటకుబదులు 600 పైని కులనష్టోల్పోయి జపానుసేన సరభసముగా పారిపోవలసివచ్చెను.

అమెరికనులకు చాలా గొప్పవిజయము

యుద్ధారంభమునుండి ఇంతవరకు జపానువారింత గొప్ప అపజయమునకు లోనగాలేదు.

కారిగిడారుపై శత్రువిమానదాడి

మనిలాకు సమీపమునున్న కారిగిడారు దీవిపై 52 జపాను బాంబరువిమానములు వచ్చి 8 గంటలసేపు బాంబులువేసినవి కాని ఆస్తిప్రాణములకు కలిగిన నష్టము అత్యల్పము. అమెరికను విమాన విధ్వంసక ఫిరంగుల నురికి 4 జపానువిమానములు క్రూలినవి మరి 4 నాశనమై యుండును.

జపాను డిస్ట్రాయరు విధ్వంసం

దక్షిణ ఫిలిప్పైన్సులో డావోకోస్తా దగ్గర అమెరికను విమానదాడి ఫలితంగా ఒక జపాను డిస్ట్రాయరు మునిగిపోయినది. ఒకగొప్ప జపాను యుద్ధనౌకను మూడుసార్లు దెబ్బతగిలెను. ఇతర జపానునౌకలకుకూడ తీవ్రనష్టము కలిగియుండును. ఒక అమెరికను విమానమైనను కూలిపోలేదు.

జలవిమానమునకు సహాయముగానున్న ఒకచిన్న అమెరికను నౌవ జపానువిమానముల బాంబుల దెబ్బలనుతప్పించుకొని సురక్షితముగారేవు చేరుకొనెను."

జపాను ప్రకటన

టోకియో జనవరి 5:—

మనిలాకు సమీపమునున్న కారిగిడారు ఒలంగోపోలమీదను సులోలాన్ విమానాశ్రయములమీదను జనవరి 1 వ తేది నుండి నిరంతరము విమానదాడి సాగించుచున్నట్లు జపానుప్రకటన తెలిపెను.

మనిలాలో తెల్లవాళ్లస్థితి

అమెరికనుమంత్రి నమ్మజాలకపోవుట

వాషింగ్టను, జనవరి 5:—

"ఇర్లుకదలి బయటకువచ్చిన శాల్చివంపు గుమని జపానువారు మనిలాలో నున్న అమెరికనులను ఇతర శ్వేతజాతులవారిని బెదరించుట చాలా అనాగరికముగా నున్నది. ఇట్లు జరుగుచున్నదని నమ్మబడుట కూడ చేకూరుచున్నది. ఈ సంగతి నిజమైనదో తెలిసికొని తర్వాత తగిన చర్య తీసికొనవలసి యుండును" అని పత్రికా విలేఖరుల ప్రశ్నలకు అమెరికా సంయుక్తరాష్ట్ర విదేశాంగ మంత్రి యస్ హల్ గారు బదులు చెప్పెరి. అమెరికా సంయుక్తరాష్ట్రములలోని జపాను రాయబారిని జపానును, జపానులో నున్న అమెరికను రాయబారిని అమెరికా సంయుక్తరాష్ట్రములు సమ సంపు నిమయమై ఏర్పాటు లింకను కూర్తికానట్లే వారు చెప్పెరి.

మలయాలో బ్రిటిషు సేన

చుట్టుముట్టబడకుండ బిడారుప్రాంతముచేరుట

కోలాలంపూరుకు 70 మైళ్ల ఉత్తరము

సింగపూరు, జనవరి 5:—

అనుకొన్నరీతిగా బ్రిటిషుసేనలు ఇపోదక్షిణ ప్రాంతమునుండి వెనుకకువచ్చి బిడారుకు దక్షిణమునున్న ప్రదేశములో విడియుచున్నవి. కోలాలంపూరుకు పోవురోడున ఈ ప్రదేశములకలదు. పేరాక్ నది ముఖద్వారమునుండి జపానుసేన ఈరోడు చేరుకొనవలచునో బిడారుకు రావలసియుండును. కాబట్టి బిడారుకు దక్షిణప్రాంతము యుద్ధరంగముగా మారవచ్చును. బ్రిటిషువారు బిడారువంకకు పోవునపుడు జపానువారు తలపడిరి. బ్రిటిషువారు త్వరగా వెనుకకు తరుముటకు దాడులు తోడ్పడునని వారాశించిరి. జపానువారి పట్టునుండి విడిపించుకొని చాలా బ్రిటిషుసేనలు బిడారుకు దక్షిణమున ముందే ఏర్పరచుకొన్న స్థలములను చేరుకొనెను. కొలది బ్రిటిషు సేనలు మార్గమధ్యమున నున్నవి. ఇవి దక్షిణ ప్రాంతమున శత్రుసేనలచే చుట్టివేయబడకుండ తప్పించుకొని బ్రిటిషు సేనలు బిడారు రంగములో స్థిరపడుట ఎన్నతగ్గ విషయము.

మలయాలో బ్రిటిషు విమానబలము అభివృద్ధియగు సూచనలు కనపించుచున్నవి.

మలయా పశ్చిమకోస్తాలో బ్రిటిషువిమానములు సైనికులను కొనివచ్చి చేర్చు జపాను నావలపై బాంబులు ప్రయోగించెను.

సెలెంగారు వైపువచ్చిన 24 జపానువిమానములు బాంబులువేయగా కొన్నిసడిసెలు మాత్రము తగులబడెను. 10 మంది మాత్రమే గాయపడిరి. ఒక జపానువిమానము నాశనమయ్యెను.

పేరాక్ నది ముఖద్వారమున మరికొంత జపానుసేన

పేరాక్ నది ముఖద్వారమువద్దను, ఇంకను దక్షిణమున పెర్నానది ముఖద్వారము వద్దను జపాను మరికొంతసేనను దింపెను. బ్రిటిషుసేనయొక్క అగ్రభాగముతో ఈసేన కంటనే యుద్ధము ప్రారంభించుటకు వీలున్నది.

కుకువలాలాంపూర్ ప్రదేశములోగూడ జపాను సైనికవిజృంభణము తలమాపుచున్నది.

ఇదంతేయు పశ్చిమకోస్తాలో మలయా పూర్వకోస్తాలో క్వాంటాన్ విమానాశ్రయముపై జపాను సైనికులు దాడి ప్రారంభించినట్లును, కొంచెము పశ్చిమమున నున్న బ్రిటిషు సేనలగమనమునకుగూడ ఆటంకము కలిగినట్లును సింగపూరునుండి బ్రిటిషు ప్రకటన వెలువడెను.

ఉభయపక్షములలోను కొందరు మరణించిరి.

జపాను విమానసమూహము గురించి ప్రకటనఇట్లు వివరించుచున్నది:—

"క్లాంగులో ఒక శత్రు విమానము పడిపోయెను. కోలాలంపూరులో విమాన విధ్వంసక ఫిరంగుల నుండ్లను లెట్టుకొన లేక మా యొకటి కూలెను.

సింగపూరుపై శత్రువిమానములు

సింగపూరుకు నిన్న రాత్రి కొలది శత్రువిమానములు వల్ల కొలది నష్టముకలిగెను. కాని త్వరలోనే ఆ విమానములను ఫిరంగి నుండ్లు తరిమివేసినవి.

వసిఫికులో కొత్త సర్వసేనాధికారి

ప్రధానమథాము బహుశా సౌరబయా కావచ్చును

జావాలో డచ్చివారి స్థావరం

అట్లాంటికులోకూడా సమష్టిఅధికార ఏర్పాటు

లండన్, జనవరి 5:—

పసిఫికు సైరుతియందు సర్వసేనాధికారిగా నియమింపబడిన జనరలు వేవల్ గారు యిపుడు సూచింపబడినలాగున తూర్పు జావా ఉత్తరకోస్తాలో గల సౌరబయా అనే డచ్చి నౌకాస్థావరమును తమ ప్రధానముకాముగా చేసుకొనే యుపల నెదర్లెండ్సు యీస్టుయిండీసు యీ యుద్ధమును విజయవంతముగా సాగించేందుకుగాను జూపుచున్న పట్టుదల వారికి తెలియగలదని లండనులో నెంచబడుచున్నది.

అత్యంత స్వల్పకాలంలో ఆశ్చర్యకరముగా యీ రేవు అభేద్యమైన శిబిరముగా మార్చివేయబడెను. ఇక్కడ నావలు తయారుచేయుటకుకూడా ఏర్పాట్లు గావింపబడియున్నది. మోటారు టార్పిడో బోట్లు, జలాంతర్గాములు నెంటాడే పడవలు, పహారాపడవలు, నీటిగనులను ధ్వంసమొనర్చు నావలు యిక్కడ తయారగుచున్నవి. అనేక నావలిప్పటికే తయారై సముద్రములోకి పంపబడినవి. నిపుణులైన వేలకొలది పనివారు నావలు తయారుచేసేపనికి నియమింపబడియున్నారు. యుద్ధనావలు తప్ప యితర అన్నిరకాల నావల నిర్మాణానికి వీలగునట్లు నౌకానిర్మాణస్థలము పెద్దది చేయబడెను. సౌరబయా నౌకావిమానస్థలమున డచ్చి యువకులకు అమెరికానిపుణులు శిక్షణ మొసగుచున్నారు. నెదర్లెండ్సు యీస్టు ఇండీసువద్ద సముద్రమునకు ఎక్కువలోతుగా లేకపోవుటచేతను, నీటిగనులు విశేషముగా నుంచబడుటచేతను పెద్ద శత్రునావలు వచ్చుట కష్టమగును. విమానావలో తమ దేశస్థులు తప్ప నైమానికులుగా యితరులు యుండనట్లు డచ్చివారు జాగ్రత్త పడుచున్నారు.

జపానీయులతో అర్థికసంబంధం బడికట్టుటలు భగ్నమగుటకు దెచ్చివారు జపానీయులకు చేపలుపట్టే పౌకర్యాలివ్వటానికి ఒప్పుకోకపోవుట కూడా ఒక కారణమని తెలుస్తున్నది.

ఆస్ట్రేలియా సైనికశాఖామంత్రి అభిప్రాయము

కాన్బెర, జనవరి 5:—

పసిఫికు సైరుతిలో జనరలు వేవల్ గారిని సర్వసేనాధికారిగా నియమించుట గూర్చి ఆస్ట్రేలియా సైనికశాఖామంత్రి పోర్డ్సుగారు యీ విధముగా అభిప్రాయం తెలిపిరి. యుద్ధనిర్వహణ విషయమున మిత్రమండలి సమష్టి ప్రయత్నము విశేషముగా హెచ్చి శత్రువును ఓడించుట సాధ్యపడునని యిపుడు మనము నమ్మవచ్చును. ఆస్ట్రేలియాలో యుద్ధసన్నాహాలు బ్రహ్మాండయత్నముగా కొనసాగించుటకు ప్రభుత్వము నిశ్చయించి యున్నది. ఆస్ట్రేలియాలో ప్రతి అంగుళమును రక్షించుకొనుటకును, మిత్రమండలి ప్రదేశాలరక్షణకు సాధ్యమైనంతసహాయ్య మిచ్చుటకును ఆస్ట్రేలియాప్రభుత్వం నిశ్చయించియున్నది.

నియామకం విషయమై ఆస్ట్రేలియాలో ఉత్సాహం

జనరలు వేవలుగారి నాయకత్వంక్రింద పసిఫికులో కొనసాగింప నిశ్చయించినసమష్టి యుద్ధచర్య విషయమై ఉత్సాహమును దాచుకుతూ యీవార్త ఆస్ట్రేలియాపత్రికలు అభిప్రాయములు ప్రకటించినవి. ప్రభుత్వోద్యోగులు, వర్తకులు సామాన్యప్రజలు కూడా యీ కొత్తస్కీమును మనఃపూర్వకముగా ఒప్పుకొనుచున్నారు.

ఆస్ట్రేలియా సైనికశాఖామంత్రి డ్రేక్ పోర్డ్సుగారు పంతొమ్మిదలుపుతూ, మేజరు జెనరల్ గారిని ఉపనాయకుడుగా నియమింపబడుటవల్ల వాషింగ్టన్ సంభాషణలందు జైమానికబలపు ప్రాముఖ్యమును గుర్తింపబడినదని తెలిపిరి.

అమెరికాలో సంతృప్తి

వాషింగ్టన్, జనవరి 5:—

జనరలు వేవల్ గారి నియామక విషయమై అమెరికా పత్రికలు అనుకూలముగా యింకా నియమిస్తున్నవి. ద్రోహియైన శత్రువును ఓడించుటకు పసిఫికులో కొత్తఏర్పాటు అత్యంత సంతృప్తి మైనదని "బాల్టిమూరుసన్" అనే పత్రిక వ్రాసెను.

తాయిలాండుపై దండయాత్ర?

వాషింగ్టన్, జనవరి 5:—

బర్మాలోనుండి సేనలను జనరలు వేవలు తాయిలాండుమీదికి దండయాత్రకు త్వరలో ఉపయోగించి, తన్మూలముగా సింగపూరుకు శత్రువుయొక్క ఒత్తిడి తగ్గింప సంచియున్నట్లు పత్రికలలోను రేడియోలోను తెలుపబడెను. అట్టి యత్నమున్నదని వాషింగ్టనులో సమాచారం తెలియలేదు.



బ్రిటిషుప్రధాని చర్చిలు— కనడాప్రతినిధి మెకంజి కింగుగారును ఇటీవల సమావేశ మయిరి

రంగూనుపై దాడి

60 జపాను విమానములు నాశనము

రంగూను విమానాశ్రయమునకు కొలదినష్టము

రంగూను, జనవరి 5:—

ఆదివారం ఉదయము 9 గం. నుండి సోమవారముదయం 9 గం. వరకు శత్రువిమానములు రంగూనుపైన జరిపిన దాడుల ఫలితంగా ఒక్క సైనను గాయపడలేదు. ఆస్తికలిగిన నష్టము ఎన్నతగ్గదికాదు" అని సాధికార ప్రకటన వెలువడినది. అధికారులద్వారా తెలిసిన విశేషములు:—

ఆదివారం మధ్యాహ్నపుదాడి

ఆదివారం మధ్యాహ్నము రంగూనుపై 2 విమానసమూహములు వచ్చెను. కాని క్రిందుగాదిగి బాంబులవేయుటకు సాహసించలేదు. నడిరాత్రినుండి తెల్లవారుజామువరకు కొంత పోడిమిచూపించుచున్నవి గాని పగలు పూట ఉత్సాహముతో దాడిజరుపుటలేదు. కిష్టమస్ వారమున తెగబడిరంగూనువద్దఅనేక విమానములను నష్టపరచుకొని నప్పటినుండి జపానుకు వివేకమును భయమును హెచ్చినవి.

మొదలుకే మోసముగ్రహించునని జపాను వైమానికుల భయము

రంగూనుపైకి వచ్చుచున్న జపాను విమానములకు స్థావరము తాయిలాండులో నున్న విమానాశ్రయములు. రంగూనుపై బాంబులు వేసినచో అందుకు ప్రతిక్రియగా తాయిలాండు విమానాశ్రయములపై బ్రిటిషు అమెరికను విమానములు బాంబులు వేయునేమో అను భయముచే రంగూనుపై విచ్చలవిడిగా బాంబులువేయుటకు జపాను విమానములు జంకుచున్నవి. బర్మా పరిహద్దువద్ద నున్న చైనీయ బర్మీయ భారతీయసేనలు పరిహద్దుదాటి తాయిలాండులో ప్రవేశించి విమానాశ్రయముల నాక్రమింతురేమో అను భయము గూడ హెచ్చినది. బర్మాలో బ్రిటిషు అమెరికను విమానములు కావలసినన్ని ఉన్నవి. ఇట్టి విమానదళాధిపతులలో ముఖ్యులగు స్టీవెన్సనుగారు లండనులో బాంబరు విమానదళాధిపతిగా ప్రఖ్యాతి గణించినవ్యక్తి.

ఆదివారం సాయంత్రం

ఆదివారం సాయంత్రం 4 గంటలకు రంగూనులో విమానదాడి హెచ్చరిక మ్రోగెను. ఫిలిపీనులకు తెలియచుచ్చులేదు. కాని అప్పుడు రంగూనునగరమువిూదకు శత్రువిమానములు వచ్చినట్లులేదు. 4-50 గంటలకు భయము తీరినదని తెలుపు కూతవినబడెను.

శత్రువిమానములు పడిపోయినట్లు సాక్ష్యముండవగాని ఆ సంగతిని బ్రిటిషుప్రకటనలు బయటపెట్టుటలేదు. పగము శిథిలమై మార్గమధ్యమున కూలియుండు జపానువిమానముల సంఖ్య ఆ ప్రకటనలలో తెక్కకు ఎక్కుట లేదు.

చంగ్షాయుద్ధం

జపానుసైనికనష్టం 50 వేలు

చైనా సైనికప్రకటన

జపానుసేనల పలాయనము?

చంకింగు, జనవరి 5:—

చైనా సైనికప్రకటనలో ఇట్లుకలదు:—

"చైనాలో హూనానురాష్ట్రముఖ్యపట్టణమగు చంగ్షావద్ద చైనీయులు గొప్ప విజయములను సాధించుచున్నారు. ఇంతవరకు మరణించినట్టియు, గాయపడినట్టియు జపానుసైనికుల సంఖ్య 50 వేలు. రెండవరోజు యుద్ధములోనే జపాను సైనికబలము చలించినది."

చైనానుండి ఇంకను ఈ క్రిందివార్తలు వచ్చెను:—

"నగరమున కుత్తరమున 4 జపానుసైనికడివిజనులు ఒంటరిగా చిక్కిపోయినవి. వీటిని చైనావారు నాశన మొనరించుచున్నారు. చంగ్షా నగరద్వారమువద్ద సుమిగూడిన మిగతజపానుసేనలు దిక్కు తెన్ను తెలియకుండ పారిపోవుచున్నవి.

డచ్ ఈస్టిండీసు

బటేవియా, జనవరి 5:—

డచ్ ఈస్టిండీసు సైనిక ప్రకటన:—

"డచ్ ఈస్టిండీసులో కోస్తాప్రదేశములపై శత్రు విమానములు కనపించెనుగాని బాంబులు పడలేదు. విమాన విధ్వంసక ఫిరంగి ఒక శత్రువిమానమును నేలకు దెచ్చెను."

శత్రు విమానదాడి జరుగుచున్న సమయము అవకాశముగానిర్దేశితనము మొదలను నేరములు చేయువారికి మరణశిక్ష సంప్రాప్తమగునని ప్రభుత్వంవారు ప్రకటన చేసిరి.

రంగూను విమానాశ్రయముపైని ఉపయోగరహితమైన దాడి

ఆదివారం తెల్లవారుజామున రంగూను విమానాశ్రయముపై శత్రు విమానములు గురిదూచెను గాని గురి సరిగా కుదురలేదు. విమానాశ్రయములో విమానము లెసరు ప్రదేశమునకు కొంచెము నష్టముకలిగెను. విమానాశ్రయములోని కట్టడములు కొద్దిగా పాడయ్యెను గాని ఎవ్వరును మరణించలేదు. ఎవ్వరికిని దెబ్బలు తగులలేదు.

ఆదివారం మధ్యాహ్నం అమెరికనువిమానములు ఆరుమాత్రమేదైనప్పటికిని అత్యధిక సంఖ్యాకమగు జపానువిమానములతో నిలిచి పోరి తరిమివేయుట చాలా ప్రశంసనీయమగు విషయము. ఆపోరులో 3 అమెరికనువిమానములుమాత్రమే కూలెను. ఒక్కవిమానచోదకుడైనను మరణించలేదు.

60 జపాను విమానములు

4 మార్లు జరిగిన విమానపోరాటములలో జపాను బాంబరు ఫైటరు విమానములు సుమారు అరవై కూలినవనియు, ఈ 60 కాకమరి ఆరింటిని బ్రిటిషు విమానములు కూల్చెననియు, 4 అమెరికను విమానములుమాత్రమే నష్టమయ్యెననియు, ఇద్దరు అమెరికనువిమానచోదకులు మాత్రమే మరణించిరనియు బర్మా వార్తాసంఘము తెలుపుచున్నది.

తాయిలాండుపై విజృంభణము

బ్రిటిషు అమెరికన్ విమానములు తాయిలాండులోనికి పోయి దాడిగావించి వచ్చెను.

బాంబులకు గురియగుచున్న బర్మాప్రజలట్ల సాహసభూతి తెలుపుచు చైనానుండివచ్చిన తంతికి బర్మాగవర్నరొసగిన ప్రత్యుత్తరము:—

"బ్రిటిషుసామ్రాజ్యములో భాగములను అన్ని దేశములవలెనే బర్మాగూడ స్థయిర్యముతో శత్రువు నెదిరించుచున్నది. చైనావారు తమకు బాసటగానున్నారని తెలియుటవల్ల బర్మావారి ధైర్యము మరింతఅధికమైనది. ప్రపంచములో స్వాతంత్ర్యమును స్థాపించుమన ప్రయత్నము తప్పక జయప్రదము కాగలదు."

మొజెయిస్కుకు ఉపద్రవము

మాస్కోరంగమున సోవియటు పురోగమనము

కెర్చిద్వీపకల్పమంతా రష్యనుసేనలు అక్రమించినవి

లండను, జనవరి 5:—

సోవియటుసేనలు చుట్టివేయుటవల్ల మొజెయిస్కుకు ఉపద్రవం కలుగనున్నదని మాస్కోనుండి వచ్చిన కడపటి వార్తలు తెలుపుచున్నవి. మొజెయిస్కు వైరృతివైపున 25 మైళ్లలోనున్న ఒక పట్టణము పట్టుకొనబడినది. ఈ వరకే ఉత్తరమున వాలకోలాంస్కు, క్లిన్ నుండి దక్షిణమున మలయారాంస్లావెట్జునుండి మొజెయిస్కుకు ఉపద్రవం ఏర్పడి యున్నది.

క్రిమియాలో సెబాస్టపోలునందు పట్టడింపబడియున్న సోవియటు నౌకాభటులను పట్టడినుండి తప్పించుటకుగాను సోవియటు సేనలు నడుచుచున్నవి. క్రిమియా కోస్తానెంట సోవియటు సేనలు నడుచుచున్నవని వార్తలు తెలుపుచున్నవి.

సోవియటు ప్రకటనలు

సోవియటు మిట్టమధ్యాహ్నపు ప్రకటనలో జనవరి 4 రాత్రి అంతా అన్నిరంగములలో యుద్ధము జరిగినట్లు తెలుపబడెను. అనుబంధప్రకటనలో ఇట్లు తెలిపిరి:—

"బ్యేలావును పట్టుకొన్నప్పుడు శత్రువుకు గొప్ప నష్టములు కలిగెను. 800 మంది హతులగుటయే గాక, చాలామంది శత్రుసైనికులు గాయపడిరి. మా దళములు 25 శతఘ్నులను, 12 కందక ఫిరంగులను, 25 బరువు మరఫిరంగులను, 50 టాంకు విధ్వంసక ఫిరంగులను, 70 లారీలను, చాలా మైదానాళ్లను, పదినేల ఫిరంగిగుండ్లను, చాలా పరికరములు ఆహారపదార్థములను, రెండు జర్మను కాల్బల డివిజనుల ప్రధానస్థానమునకు చెందిన కాగితములను పట్టుకొనిరి.

పడమటి రంగమున ఒక ప్రాంతమున యుద్ధంచేయుచుండిన మా సేనలు రెండు దినముల పోరాటఫలితంగా యాదు విమానములను, 137లారీలను, ఆరుటాంకులు, తేలికకవచిత మోటార్లను, అయిదు ఫిరంగులను, యుద్ధసామగ్రి యుండిన 12 ట్రక్కులను, ఇతర విస్తారమైన సామగ్రిని పట్టుకొనిరి.

మరొకప్రాంతమున మా సేనలు 1250 మంది జర్మను అధికార్లను సైనికులను యూపుమాపి, మూడు టాంకులను, 25 ఫిరంగులను, 60 లారీలను పట్టుకొనిరి.

లెనిన్ గ్రాడు రంగమున పనిచేయుచున్న మా దళ మొకటి 600 మంది జర్మను అధికార్లను సైనికులను యూపుమాపి రెండు ఫిరంగులను చాలా ఇతర యుద్ధసామగ్రిని పట్టుకొన్నది."

మరికొన్ని స్థలముల ఆక్రమణ

సోవియటు రాత్రిప్రకటన ఇట్లు తెలిపినది:—

జనవరి 5 న మా సేనలు అనేకప్రాంతములందు శత్రువుతో ఘోరంగా పోరాడుచూ, ముందుకు సాగి, కొన్ని జనావాసప్రాంతములను ఆక్రమించినవి. జర్మనులకు సైనిక, వస్తునష్టం ఎక్కువకలిగింది. జనవరి 4 న 41 జర్మను విమానములు నాశనమొనర్పబడినవి. మావి 11 విమానములు నష్టమైనవి.

జర్మను ప్రకటన

బర్లిను, జనవరి 5:—

సోమవారంనాటి జర్మను హైకమాండు ప్రకటన ఇట్లు తెలిపినది.—

"మధ్య (మాస్కో) ప్రాంతమున అనేకమార్లు శత్రువు జరిపినదాడులను, పోటులను జయప్రదంగా తిరుగగొట్టితిమి. ఈ రంగమున యితర ప్రాంతములందు స్థానికసంచలనము మాత్రమేయుండెను. క్రిమియాలో ఫియోదోసియా ప్రాంతమున రష్యను స్థావరములపైన, నావలపైన తీవ్రవిమానదాడులు జరుపబడెను."

కెర్చి ద్వీపకల్పమున జర్మనులు లేకుండచేయుట

క్రిమియాలోని రష్యనుసేనలు గత రెండు దినములలో 45 మైళ్లమేరం ముందుకు సాగినవని కాకసస్‌రంగమునున్న రెడ్ స్టార్ పత్రికావిలేఖరి సోమవారంనాడు తెలిపెను. లెఫ్టినెంటు జెనరలు ల్వావు నాయకత్వమున రష్యనుసేనలు ఇంచుమించు కెర్చి ద్వీపకల్పమునంతటినుండి నాజీలను తరిమివేసినవని అతడు తెలిపెను.

ఇటాలియను నష్టములు

రష్యా యుద్ధరంగమున ఇటాలియను దండుసాందిన అపారనష్టములు, ఇటాలియను సైనికులగృతి చెడిపోవుటలుగురించి సోవియటు ప్రచారసంస్థవారు తెలిపిరి. స్వయంగా లొంగిపోయిన ఒక ఇటాలియను కెప్టెను చెప్పిన దానినిబట్టి, మూడు ఇటాలియను డివిజనులలో రెండు వయ్యసిసైనికులమ కోల్పోయినవి, మూడవది 2600 మందిని గోల్పోయినది. రెండు ఆశ్వకసైన్యములు పూర్తిగా పరాజితమైనవి. బ్లాక్ షర్టు లీజనకు చెందిన 1560 మందిలో ఇంచుమించు సగంమంది నష్టమైరి. ఇటాలియను సైనికులలో ఎక్కువ మంది ఎప్పుడెప్పుడు యుద్ధం ముగిసిపోతుందా అని ఆతురపడుచున్నారట. జర్మను లకు, ఇటాలియనులకు జరుగుచున్నవట.

శీతకాల దుస్తుల వసూలు

బర్లిన్, జనవరి 5:—

తూర్పురంగమునున్న జర్మన్ సైనికులకు గాను శీతకాలపు దుస్తులు వసూలుచేసేయత్నము వచ్చే ఆదివారంవరకు పొడిగించబడినది. వేలకొలది వారులు కోరినందున ఈవిధంగా పొడిగించుటకు డాక్టర్ గోబెల్సు నిశ్చయించెనని ఒకపత్రిక తెలిపినది.

ఫిన్నిషు రంగమున యుద్ధము ఆగునా?

స్టాకుహోం, జనవరి 5:—

ఫిన్నిషు రంగమున యుద్ధ చర్యలను ఆపుట సాధ్యమా యను విషయమై హెల్సింగ్ ఫోర్సు పత్రిక "సునోమెన్ సోసియాలిడెనో కట్టి" చర్చించినది. ఫిన్నిషు యుక్తి లక్ష్యములు ఇంచు మించు సాధింపబడినవని నమ్మబడు ఆతురున ఫీల్డుమార్షలు మానర్హైం చెప్పిన మాటను ప్రస్తావించి, "అప్పటినుండి మన సేనలు విజృంభించలేదు. అందువల్ల యుద్ధచర్యలను విరమించడానికి ఇది తగిన సమయముగా తోచుచున్నది." అని ఆ పత్రిక వ్రాసినది.

అవసర కార్యములు

అవసరకార్యముల విషయమై మరొకచోట నుండువారితో మాట్లాడవలయునన్న, విమాన మార్గముగా పోయిన అతి స్వల్పకాలములో పనిని ముగించుకొని తిరిగి రాగలరు. ఎట్టి శ్రమయు గలుగదు. సమీపప్రదేశమన్నా కొన్ని గంటల, దూరప్రదేశమన్నా కొన్ని దినముల కాలమును తగ్గించగలరు.

రెండవది: తాతా ఉద్యోగులు మీకు సకల సౌకర్యములను చేకూర్తురు. మీరు హాయిగా ఆరామకుర్చీలో కూర్చుండు టొక్కటే.

మూడవది: మీరు రుమ్మా, ఛూలి లేని చల్లని ఆకాశమార్గముగా పోవుటచే ప్రయాణాంతరము మీ రుస్తులను మార్చ నవసరములేదు. చేరినక్షణమే మీపనిని ప్రారంభించవచ్చును.

మితవ్యయమైనది: నిరపాయకరమైనది:

తాతా విమాన ప్రయాణము సాధారణముగా ఏ ఇతర ప్రయాణపు మెయిలుతరగతి ఛార్జీలకన్న ఎక్కువ గాను, ఐదారుపౌనీయములు, రాత్రి లందు విమానయాన అగ్నిపక్షల సిబ్బంది, పిలుపులు లభించిన పనివారి మూలముగ లభించిన ఛార్జీలో ఇంచుమించు సగము.

సర్కారు నుండి లైసెన్సుపొందిన ఇంజనీయర్లు తాతాట్రేవిమానము ఎగురుటకు ముందు ప్రయాణమునకు అనుకూలముగా నున్నదా లేదా యని ప్రతిసారి పరీక్షింతురు.

తాతా ఏర్ లైన్సు

తాతా సన్స్ లిమిటెడ్.

మార్గము 1: కరాచి, ఖుర్, అహమ్మదాబాద్, బొంబాయి, హైదరాబాదు, మద్రాసు, తిరుచునాపల్లి, కొలంబో. వారమునకు ఇరుప్రక్కల 4 సర్వీసులు.

మార్గము 2: బొంబాయి, ఇందోరు, భోపాల్, గ్వాలియర్, ఢిల్లీ. వారమునకు ఇరుప్రక్కల 2 సర్వీసులు.

మార్గము 3: బొంబాయి, గోవా, కన్ననూరు, తిరువేంద్రము, తిరుచునాపల్లి. వారమునకు ఇరుప్రక్కల 1 సర్వీసు.

భారతదేశములో ఇటువంటి ప్రయాణము బాలలాభదాయకమైనది

బెజవాడలో 144 సెక్షను

మరికొన్ని చోట్లలూటీలు

బియ్యం చౌకగా అమ్మేయేర్పాటు

(మా ప్రత్యేకవిలేఖరి)

బెజవాడ, జనవరి 5:—

బెజవాడ జాయింటు మేజస్ట్రీటుగారైన యస్. జ్యుడ్. పి. నన్‌లక్ ఐ. సి. యస్. గారు ఈదినము సాయంత్రము అయిదుగంటకంటె యెక్కువమంది గుంపులుగా తిరుగరాదని 144 నిషేధపుటుత్తరువును ఈ దినము సాయంత్రము యేడుగంటలకు బెజవాడపట్టణమంగు అమలుజరిపిరి. ఈ నిషేధపుటుత్తరువు మూడుదినములమాత్రమేఅమలులోనుండును (5-1-42 తేదీనుండి)

ఉత్తరువు నిచ్చుటకు కారణములు తెలుపుచూ 4-1-42 తేదీన పలుతావులందు దోపిడులు జరిగినవి గావున, ధాన్యపువర్తకులు, దుకాణదారులు దుకాణములు మూసివేసిరి గావున, 5-1-42 తేదీనకూడా దోపిడులు జరిగినవి కావున, ప్రజల శాంతిభద్రతలను కాపాడు నిమిత్తము, దెబ్బలాటలు జరుగకుండా 144 శెక్షన్‌క్రింద నిషేధపుటుత్తరువు యీయబడినదని తెలిపిరి. యీదినముకూడా అక్కడక్కడి తావాపేటయందు బజారువందు వైలుస్టేమను ప్రక్కనున్న మార్వాడీ సత్రమునందు దోపిళ్లు జరిగినట్లు తెలియుచున్నది. సుమారు 300 బస్తాలు పోయినట్లు అంచనావేయబడినది ఈదినము అన్ని దుకాణములు మూయబడియుండుటచేత చాలమంది పాటకజనమునకు బియ్యము దొరకలేదు. అధికారులు ఈరోజు ఉదయమందు 3 చోట్ల బియ్యపుకొట్లను తెరిపించి పోలీసు బందోబస్తుక్రింద రూపాయికి 8 శేర్లు చొప్పున అమ్మించిరి. మనిషికి నాలుగణాల బియ్యముకంటె అమ్మలేదు. జనము ఎగబడి కొనుక్కొని పోవుటచేత చాలమందికి బియ్యము దొరకనేలేదు. ఈ సంగతి అధికారులకు తెలిసి సాయంత్రమునుండిమరికొన్ని బియ్యం డిపోలు రూపాయికి 8 శేర్లు అమ్మునట్లు యేర్పాట్లు చేయుచున్నారు. ప్రజలయందు భీతి యింకనూ వదలనేలేదు. ప్రతిబజారు చూచినను ప్రజలగుంపులతో నిండియున్నవి. రిజర్వుపోలీసుదళము బస్సులలో కాపలా తిరుగుచున్నారు. అధికారులు వర్తకులతో యింకనూ మంతనములు జరుపుచునే యున్నారు. వర్తకులింకనూ యేమీ నిశ్చయమునకు వచ్చినట్లు లేదు. అధికారులు ధాన్యపువర్తకులను ఫ్యాక్టరీయజమానులను రూపాయికి 8 శేర్ల బియ్యముకంటె తక్కువ అమ్మకుండా చేయుమని కోరినట్లునూ అందు మీద వర్తకులు వారిలోవారు ఆలోచనలు చేయుచున్నట్లును తెలియుచున్నది.

కర్నూలులో ధరలనిర్ణయము

జిల్లాకలెక్టరు ఉత్తరువు

(స్వకీయవిలేఖరి)

కర్నూలు, జనవరి 4:—

కర్నూలు తాలూకా ధరలనిర్ణయసలహా సంఘమువారు నిర్ణయించిన ధరలప్రకారము ఆ తాలూకావర్తకులు సరకులను విక్రయించవలసినదనియూ, అలాగునసేవివిధతాలూకాలలో నున్న సలహాసంఘములు చేసిననిర్ణయములను ఆయా తాలూకావర్తకులు అమ్మవలసినదని ఉత్తరువులుచేసినట్లు కర్నూలుజిల్లాకలెక్టరు శ్రీ టి. యస్. రాజమన్నారుగారు నిన్నటి దినం పత్రికా విలేఖరులతో ముచ్చటించినపుడు తెలిపిరి.

జిల్లా ఆహారపరిస్థితి విషయమై ముచ్చటించుచు, ఇప్పుడు జరుగుచున్న రోడ్డుపనులు గాక నంద్యాలనుండి నందికొట్కూరుకు గడివేములు, మిడుతూరుద్వారా మరియొక రోడ్డును రూ 4,000 ఖర్చులో త్వరలో వేయుటకు నిర్ణయించబడినదనియు, అదియుగాక పత్తికొండతాలూకాలోను, ఆదోనిసబుతాలూకాలోను, కోవెలకుంట్ల ఫిర్కాలో కూడా పనులు ప్రారంభింపబడునని తెలిపిరి.

డా॥ ఇ. రాఘవేంద్రరావు

పాట్నా, జనవరి 5:—

ఇండియాప్రభుత్వ శిలిండి ఫెన్సుసభ్యులు డా॥ ఇ. రాఘవేంద్రరావుగారు రేపుబయలుదేరి కలకత్తావాయి అక్కడ 11 బారాపుండి ఆరోజే బెంగెళూరుపోయి అక్కడ ఒకరోజుండి 12 న బయలుదేరి ఢిల్లీ పోతారు. ఢిల్లీ 14 వ తేదని చేరదరు.

బిలాసపూర్ సమీపాన మాదివేరి, కలకత్తాలో గౌ॥ యస్. ఆర్. సర్కారుగారి అతిథిగా నుందురు. (ఆ. ప్రె.)

ఆంధ్రమహాసభ

గ్రామఫిర్కాతాలూకాసభల స్థాపన

స్థాయిసంఘ ప్రధాన కార్యదర్శి ప్రకటన

బెజవాడ, జనవరి 2:—

ఆంధ్రమహాసభ స్థాయిసంఘపు కార్యదర్శి శ్రీ గుమ్మిడిదల వెంకటసుబ్బారావుగారిక్రింది ప్రకటన గావించుచున్నారు:—

గత నవంబరు 23 వ తేదీన విశాఖపట్టణములో పర్ విజయుగారి అధ్యక్షతక్రింద జరిగిన 22 వ ఆంధ్రమహాసభలో ఈ యేడు మహాసభకు నూతనముగ ఒక నియమావళి ఏర్పరుపబడినది. డిశంబరు 21 వ తేదీన దెన్నపురిలో కూడిన మహాసభ కార్యనిర్వాహకవర్గమువారు ఇందుగూర్చి ఒక ముఖ్యమగు తీర్మానమును గావించియున్నారు. ఆ తీర్మానమును ఈ క్రింద పొందుపరచుచున్నాము.

మహాసభా నిర్మాణము

మహాసభా నిబంధన 7 వ సూత్రము ననుసరించి, ఆంధ్రదేశమందంతటను మహాసభా నిర్మాణమును పూర్తిచేయుటకు ఈ దిగువ వివరించిన ఏర్పాట్లు అంగీకరించడమైనది.

(అ) తేదీలు నిర్ణయము:

1942 ఫిబ్రవరి 1:—గ్రామ ఆంధ్రసభల నిర్మాణము.

ఫిబ్రవరి 15:—ఫిర్కా, తాలూకాసభలు.

మార్చి 1:—జిల్లాసభలు.

మార్చి 15:—నూతనరాష్ట్ర స్థాయిసంఘ సమావేశము.

(ఆ) మహాసభ నిబంధన 7 (2), (3) అనులు పరచునిమిత్తము ఆంధ్రదేశమునందు 25,000 లకు మించిన జనాభాగల పట్టణ ఆంధ్రసభలు తాలూకా సభలతో సరిసమానముగ బరిగణింపబడవచ్చును.

(ఇ) వివిధ ఆంధ్రజిల్లాలలో ప్రాథమిక సభ్యులను చేర్పించుటకును, స్థానికజిల్లాసభల నిర్మాణమును పూర్తిగావించుటకును, ఆయా జిల్లాలనుండి ఈదిగువ నుదహరించిన సమావేశకర్తలను నియమించడమైనది.

ఉత్తరవిశాఖ-శ్రీభమిడిపాటి కృష్ణమూర్తి దక్షిణ విశాఖ-మారేపల్లి రామచంద్రశాస్త్రి, తూర్పుగోదావరి-నరసింహదేవర సత్యనారాయణ, పశ్చిమగోదావరి - డా. తేతలి సత్యనారాయణ, తూర్పుకృష్ణ-ముత్తేవి శ్రీరంగాచారి, పశ్చిమకృష్ణ-మల్లెల శ్రీరామమూర్తి, గుంటూరు - రా. బ. తెల్లాకుల జాలయ్య, నెల్లూరు-పైడా సుబ్బరామయ్య, చెన్నపురి-వంగల్పట్టు-తట్టా వెంకటరాఘవాచారి, చిత్తూరు-యం. వి. పాపన్నగుప్త, అనంతపురం-పప్పు రామాచారి, కడప-వి. చిదానందం, బళ్లారి- ప్రతాపగిరివెంకటసుబ్బారావు, కర్నూలు-యలకూరు ఎల్లయ్యశెట్టి, బిస్సా-డి. వి. కృష్ణారావు, బొంబాయి-యస్. నరసింహాచార్యులు, దక్షిణాంధ్ర- సాధు వరదరాజంపంతులు, నాగపూర్-బి. సదానందమూర్తి, నిజాంఆంధ్ర- వి. ఆళ్వారుస్వామి, మైసూరు-శ్రీమతి బి. కామేశ్వరమ్మగార్లు.

కావున ఇందుగూర్చిఆంధ్రమహాజనులను, స్థాయిసంఘసభ్యులను, తదితర అభిమానులను వెంటనే శ్రద్ధచేసి ఈ జనవరి నెలఅంతయు తమతమ ప్రాంతములందు అణా చందా సభ్యులను జేర్పించి, గ్రామపట్టణ సభలను ముందుస్థాపించి మహాసభకు విశేషవ్యాప్తిని, స్థిరత్వమును ప్రసాదించెదరుగాక! అణా సభ్యత్వచందా రశీదుపుస్తకములు ఏజిల్లాకు ఆజిల్లాలోనే అచ్చువేయించుకొనుట కుంభ కార్యము. ఈ కార్యనిర్వహణము పట్ల ఆయా జిల్లా సమావేశకర్తలు తత్శ్రద్ధ వహించెదరుగాకయని కోరుచున్నాము.

గన్నవరం తాలూకా రయితులకు విజ్ఞప్తి

గన్నవరం తాలూకా రైతుసంఘ కార్యదర్శి యిట్లు ప్రకటించుచున్నారు:-

రైతుసంఘప్రాథమిక సభ్యులను చేర్పించుటకును, జిల్లాసంఘంవారి చర్యక్యలరు నమోదించి ధాన్యంతూకేణ విరాళములను వసూలు చేయుటకును ఈ తాలూకాలోని ఫిర్కాలలో పర్యటనము జరుపుటకుగాను మీరవల్లిఫిర్కాకు నూరపసేని సుబ్బారావుగారు, గన్నవరం ఫిర్కాకు సుంటక పుల్లారెడ్డి, అట్లూరి శ్రీమన్నారాయణగార్లను, పుయ్యూరు ఫిర్కాకు రామిసేని పిచ్చయ్యగారిని, కపిలేశ్వరపురం ఫిర్కాకు బొబ్బా వెంకట సుబ్బయ్య, కొల్లి సూర్యనారాయణ రావుగార్లను నియమించడమైనది. గాన ఆయా ఫిర్కాలలోని రైతులెల్లరు వారికి అన్నివిధాలా తోడ్పడగోరెదను. గతసంవత్సరముకంటే, మన తాలూకాలో ఈసంవత్సరము ఎక్కువమంది ప్రాథమిక సభ్యులను చేర్పించి, తాలూకా రైతుసంఘమును బలపత్తరమైనదిగా చేయుటకు తోడ్పడగోరెదను.

చీరాలలో నూలు, బియ్యం ధరలకంట్రోలు

వర్తకులకు కలెక్టరుగారి నోటీసు

(స్వకీయవిలేఖరి)

చీరాల, జనవరి 3:—

చీరలకు అవసరమగు నూలు, బియ్యం ధరలు కంట్రోలుచేయుటకుగాను, గుంటూరు జిల్లాకలెక్టరుగారు జిల్లాలో ప్రతివూరిలోని ప్రతివర్తకున్ని తనవద్దనూలు, వడ్లు బియ్యం ఎంతసరకు ఉన్నది తెలపకు తెలుపవలెనని కోరిరి. బియ్యం-వడ్లు అమ్మి డోకుగర్తకులు వారమునకు ఒకమారు తెచ్చుకొన్నది అమ్మినది నిలువసరుకు తెలుపవలెననియు తేనిచో గారు ఖయిదు జరిమానాకు బాధ్యులనియు, నూలువర్తకులు తమవద్ద నూలు ఏరకతిలో ఏ రంగులో గాని 400రతుల సరుకుకంటె మించియున్నయెడల తనకు తెలుపవలెననియు అట్టిరిపోర్టు ప్రతినెల 1టన 15 తారీఖులలో పంపవలెననియు దెలుపబడెను. సదరు నోటీసు ప్రతులు ఈవూరి డెప్యూటీతహశీల్దారుగారు నిన్న ఈవూరివర్తకులందరికి పాదురుచేయించిరి.

నిన్న ఈ వూరి మార్కెట్టు ధరలు:— బియ్యం బుడ్డకుసుములు బస్తా 104 శేర్లు 15/8, పెద్ద కుసుము బస్తా 1-కి రు 17/- ములకొలుకులు బిల్ 1కి రు 18/ లు. నూలు 60 పెట్టె 1 కి రు 17-4-0. నెం. 20- రు 8 2-0 నెం 40 రు 12-4-0, కిరసనాయిలు డబ్బా 1కి రు 3-9-0.

బీదలకొరకు ప్రత్యేక బియ్యపు డిపోలు

ఈ వూరి దుకాణములలోకిన్న చౌకగా బియ్యం బీదలకు అందులాగున చేయుటకై యీవూరి సబ్ మేజస్ట్రేటు మి॥ అమానుల్లా ఖాన్ హెచ్చుగారు నిన్న బియ్యపువర్తకులను పిలిచి సప్రదింపులుగావించిరి. బోకువర్తకుల సహకారముతో బీదలకు చీరాల పేరాల ఆంధ్రపేటగ్రామములలో త్వరలో ప్రత్యేక బియ్యం డిపోలు పెట్టుటకు ఏర్పాటు చేసిరి.

ఆంధ్ర విశ్వవిద్యాలయం

వైద్యపరీక్షాఫలితములు

1941 డిశెంబరులో జరిగిన యీ క్రింది పరీక్షాఫలితములు ప్రకటింపబడినవి.

1 ఎం. బి. బి. ఎస్. పరీక్ష

2 క్లాసు. 52 54 55 60 61 63 65 68 69 70 71 73 74 76 77 78 81 84 85 87 89 92 93 94 95 98 99 100 101 102 104 105 అందు 106.

ఆర్గానికు కెమిస్ట్రీ ప్యాసైనవారు:— 72 97 103.

అనాటమీప్యాసైనవారు:—79 83.

ఫిజియాలజీ ప్యాసైనవారు:—63 66 67 72 79 అందు 91.

2 ఎం. బి. బి. ఎస్. పరీక్ష

2 క్లాసు: 107 108 110 111 112 113 114 115 116 117 118 120 121 122 123 124 125 127 128 129 130.

ఫార్మకాలజీ ప్యాసైనవారు:- 119 126.

పాథాలజీనుప్యాసైనవారు:—109 మాత్రమే

ఫారెన్సిక్‌మెడిసిన్ ప్యాసైనవారు:— 109 అ డు 119.

ఫైనల్ ఎం. బి బి. ఎస్. పరీక్ష

1 క్లాసు: 131 అండ్ 148.

2 క్లాసు: 133 136 137 140 141 144 146 149 150 158 159 162 163 165 అందు 166.

పాథాలజీలో ప్యాసైనవారు:—139 143 152 153 154 155 అందు 161.

అబ్స్టెట్రిక్స్‌లో ప్యాసైనవారు:— 134 138 142 152 153 154 155 156 157 160 అందు 161.

మెడిసిన్‌లో ప్యాసైనవారు:—134 138 151 152 153 156 161 అందు 164.

సర్జరీలో ప్యాసైనవారు 134 135 138 143 152 153 అందు 160.

మిడ్‌వైఫరీలో ప్యాసైనవారు 132 134 138 143 147 151 అందు161.

యం. డి. పరీక్షలో యెవరును ప్యాసు కాలేదు.

గౌ॥ సర రామస్వామి మొదల్యార

లక్నో, జనవరి 5:—

భారతప్రభుత్వం కామన్సుసభ్యులు గౌ॥ సర్ రామస్వామిమొదల్యారుగారు కలకత్తా నుంచి యిక్కడికి వచ్చి యీరాత్రి ఢిల్లీ ప్రయాణమై పోయిరి. (అ. ప్రె.)

బొంబాయి ఆంధ్ర మహాసభ

ఆంధ్రప్రముఖులకు సన్మానము

బొంబాయి, జనవరి 4:—

రాజకీయ శాస్త్ర కోవిదులను, లండన్ విశ్వవిద్యాలయంలో రాజకీయ శాస్త్ర ప్రధానోపన్యాసకులను ఐన శ్రీ డాక్టర్ వంగల శివరాంగారిని, గుంటూరు హిందూ కాలేజీలో వాణిజ్యశాస్త్రోపన్యాసకులైన శ్రీ బూరు గోవిందరావుగారిని బొంబాయి ఆంధ్రమహాసభవారు కిందటి శనివారం 3-వ తేదీ ఆహ్వానించి సభ నొకదానిని ఏర్పాటు చేసిరి. ఆసభకు శ్రీ శిష్టా వెంకట్రావుగారు అధ్యక్షత వహించిరి. మహాసభ కార్యదర్శులయిన శ్రీ మృత్యుంజయరావు, రామమూర్తిగార్లు మహాసభ తరపున స్వాగత మిచ్చిరి.

శ్రీ శివరాంగారు తెలుగులో కొన్ని ఉపయుక్తమగు సూచనల చేసి, రాష్ట్రేతర ఆంధ్రులసంఖ్య క్రమంగా హెచ్చుచున్నందులకు సంతోషమును వెలిబుచ్చిరి.

ఆంధ్రమహాసభవారి కార్యక్రమముతో అనుగుణముగా నడవుచూ, ఆంధ్రమహాసభకు, రాష్ట్రేతరసంఘములకు అన్యోన్యత వృద్ధి చేయవలయునని చెప్పిరి. కేంద్రప్రభుత్వం ఉద్యోగాల్లో ఆంధ్రులసంఖ్య చాల తక్కువగా నున్నదనియూ అందువలన, యిట్టి ఉద్యోగములకు రాష్ట్రేతరాంధ్రులు తమ బాటలను తయారుచేయుటకు అనేక అవకాశము లున్నవనియూ, ఆ అవకాశములను సద్వినియోగా ఉపయోగించుకొనవలయునని సలహానిచ్చిరి.

తరువాత, శ్రీ బూరు గోవిందరావుగారు ఆంధ్రాభ్యుదయమునకుగాను ఆంధ్రమహిళామణుల సంఘములు గూడ అవసరమని చెప్పుచూ శ్రీ బొంబాయి ఆంధ్రమహాసభ స్త్రీ శాఖవారిని అభినందించిరి.

బొంబాయి ఆంధ్రప్రముఖులందరు సభకు విచ్చేసిరి (బ. వి)

బుడ్డాయిపల్లెలో దొమ్మి

36 గురు అరెస్టుచేయబడిరి

(స్వకీయవిలేఖరి)

కడప, జనవరి 5:—

బుడ్డాయిపల్లె గ్రామములో ఆ గ్రామ నాస్తవ్యుడైన వి. యం. వెంకటసుబ్బారెడ్డి హత్యసందర్భమున అదివరలో అరెస్టుచేసిన ముగ్గురుగాక మరి 6 గురిని అరెస్టు చేసియున్నారు. మొత్తముమీద 9 మందిని అరెస్టుచేసి యున్నారు. ఇదేగ్రామంలో హత్యకాక రెండు పార్టీలవారికి దొమ్మిజరిగినది ఇందులో ఇద్దరికి గాయములు తగిలినవి. అయిద్దరు కడప గవర్నమెంటు హెడ్‌క్వార్టర్సు ఆస్పత్రిలో చికిత్సపొందుచున్నారు ప్రమాదస్థితి. తప్పినది. ఈ దొమ్మిసందర్భములు ఇరుపార్టీలనుండి 36 మందిని అరెస్టు చేసి కడప స్టేషనరీ సబ్ మేజస్ట్రీటుగారైన శ్రీ వి. పున్నయ్యనాయుడు, బి. ఎ. గారి ఎదుట హాజరుపెట్టగా వారు 15 రోజులు రిమాండు యిచ్చియున్నారు. పోలీసు విచారణ జరుగుచున్నది:—

డాక్టరు జె. సి. కుమారప్పగారి ఆంధ్రదేశ సంచార కార్యక్రమం

(స్వకీయవిలేఖరి)

నిడుబ్రోలు, జనవరి 5:— అఖిలభారత గ్రామోద్ధరణసంఘ కార్యదర్శి శ్రీ. జే. సి. కుమారప్పగారు మన ఆంధ్రదేశములో యీ నెల 7 తేదీనుండి 20 తేదీవరకు సంచారము చేయుదురు.

శ్రీ తంగిరాల రాఘవరావు, ఆంధ్ర రాష్ట్రీయ నిర్మాణకార్యక్రమశాఖ గౌరవ డైరెక్టరుగారు శ్రీ కుమారప్పగారితో సంచారము చేయుదురు.

జనవరి 7 ఉదయం పెదపూడి, సాయంత్రం తేనాలి, 8 ఉదయం గూడూరు, సాయంత్రం నెల్లూరు, 9 ప్రొద్దుటూరు, 10 నంద్యాల, 11 గుంటూరు, 12. బందరు, 13 ఉదయం కొమరవోలు శ్రీ గాంధీ ఆశ్రమం, సాయంత్రం బెజవాడ, ఉదయంని దెవోలు సాయంత్రం తణుకు, 15 ఏలూరు, 16 రాజమండ్రి, 17 అలమూరు, 18 కాకినాడ, 19 విశాఖపట్నం, 20 విజయనగరం.

ఆరాత్రి బండిలో బయలుదేరి రాయపూరువీరుగా వార్ధా చేరుదురు. అచ్చటనుండి సభలను సాయంత్రం యేర్పాటుచేయవలెనని రాఘవరావుగారు కోరుచున్నారు.

గౌ॥ సర ఫిరోజుఖాన్ నూన్

కలకత్తా, జనవరి 5:—

భారతప్రభుత్వం కార్మికశాఖా సభ్యులు గౌ॥ సర్ ఫిరోజుఖాన్ నూన్‌గారు యీ రాత్రి బయలుదేరి అసన్సాలు పోయిరి. అక్కడినుంచి తాతానగరు చూచుకొని ఢిల్లీకిపోయెదరు. (అ. ప్రె.)

నవర్కారుగారి విడుదల

జెయిలుగేటువద్ద స్వాగతము

మరి యితర హిందూసభానాయకుల విడుదల

పాట్నా, జనవరి 5:—

ఈవారాళ పొద్దున్న గయ సెంట్రలు జైలునుంచి భారత హిందూమహాసభకు అధ్యక్షులైన వి. డి. సావర్కరుగారిని వదిలారు.

డాక్టరు బి. ఎస్. మూంజీ, ఎన్. సి. ఛటర్జీ, భాయీ పరమానందు, పద్మరాజు జయిను, రాజా మహేశ్వరదయాలు సేటు, ఆ ఘ తో ఘ లా హి రీ, రాయిబహదరు గణేంద్ర కృష్ణరాయి, డా॥ పి. వరదరాజులు నాయుడుగార్లు మొదలైన చాలామంది నాయకులను 400 మంది వర్కరులను భాగల్పూరు సెంట్రలు జయిలునుంచి వదిలేశారు సన్మాన సంఘాధ్యక్షుడు కుశ్వాహ గంగానందసింగుగారున్నూ, భాగల్పూరు హిందూ మహాసభ వర్కరులున్నూ జయిలు గేటువద్ద వీరికి స్వాగత మిచ్చారు.

పులావారికాంపు జయిలునుంచి 170 మందిని వదిలారు.

నాయుడుగారు గయవెళ్లుట

ఈవారాళ పొద్దున్న డాక్టరు వరదరాజులు నాయుడు, గణపతిగార్లును వదలిన వెంటనే వీరిద్దరు భాగల్పూరునుంచి సావర్కరుగారిని కలుసుకోడానికి గయ వెళ్లారు. వీరిద్దరు గ్రాండు ట్రంకు ఎక్స్‌ప్రెసులో యీ నెల 8 వ తేదీ సాయంకాలమునకు మదరాసు చేరుతారు.

మహాసభను భాగల్పూరులో జరుపకుండా చేయడం నిమిత్తం అరెస్టుచేయబడినవారి వందరినికూడా వదిలేశారు.

మూంజీ ప్రభృతులకు కలకత్తాలో స్వాగతం

కలకత్తా, జనవరి 6:—

మూంజీ, ఛటర్జీ, అహా, తోమలాహిరీ, జి. కె. రాయిగార్లు మొదలైన నాయకులున్నూ లెంగాలనుంచి భాగల్పూరుజెళ్లిన 20మంది ప్రతినిధులున్నూ యీవారాళపొద్దున్న కలకత్తాకువచ్చారు. హౌరారైలుస్టేషనులో కలకత్తా మేయరు మొదలైనవారున్నూ ప్రజలున్నూ వీరికి స్వాగతమిచ్చారు.

నిన్నన ఢిల్లీలో రాష్ట్రీయ హిందూసభ కార్యసంఘసమావేశం జరిగింది మహాసభను నిలిపివేయడమునుగురించి రాష్ట్రీయదొరతనం వారుచేసిన ప్రకటనను నిరసిస్తూ ఒక తీర్మానం చెయ్యబడెను. (ఆ. ప్రె.)

కలకత్తా ప్రైమరీస్కూళ్లు

(1)

మూడునెలుల మూసివేయవలెను

కలకత్తా కార్పొరేషను ఉపసంఘ సూచన

కలకత్తా, జనవరి 5:—

కలకత్తాలో యేర్పడ్డఅత్యవసర పరిస్థితులలో పట్నంలో 200 ఉచితప్రాథమికపాఠశాలలను వెంటనే మూడునెలలపాటు మూసివేయవలెనని కలకత్తా కార్పొరేషను విమానదాడిరక్షణ ఉపసంఘంవారు యీ సాయంత్రం సమావేశంలో సలహాయిస్తూ తీర్మానించారు.

ఈ స్కూళ్లకు జపాను యుద్ధంలోకి దిగకముందు 35 వేలమంది పిల్లలు వగటున వస్తుండేవి యిప్పుడు 9 వేలమంది మాత్రమే వస్తున్నారు. ఆ పాఠశాలల్లో పనిచేయు ఉపాధ్యాయులు దాదాపు వేయిమందిని విమానదాడి రక్షణ కార్యాలకు వినియోగించా లని గూడా సూచించిరి.

ఇంకా కార్పొరేషను రికార్డు భవనాలు రక్షించే విషయమును, మ్యునిసిపలు పనివారి రక్షణాశ్రమాలను గురించి, అవసరం వస్తే కార్మికులకు ఆహారం యేర్పాటు చేసే విషయం చర్చించిరి. (ఆ. ప్రె)

లక్నో కాంగ్రెసు

ప్రజారక్షణ సన్నాహములు

లక్నో, జనవరి 5:—

ఈవారాళ లక్నోలో కాంగ్రెసువర్కరుల సభ జరిగింది. లక్నోనగరంలో తుంటరుల వల్ల ప్రజల కేవిధమైన నష్టకష్టములూ కలుగకుండాచేయుటకు ప్రతిపేటలోను కాంగ్రెసు సంఘాల నేర్పరుచుటకు నిశ్చయించబడెను. ఈ నెల 11 వ తేదీని మళ్లీ సభ జరుగుతుంది. (అ. ప్రె)

గౌ॥ సర్ అక్బరుహైదరీ

న్యూఢిల్లీ, జనవరి 1:—

రై. ఆ. సర్ అక్బరుహైదరీగారికి మళ్లీ తిరగబెట్టింది. చాలా జబ్బుగాను ఆరుద్దాగాను నుంది. (అ. ప్రె.)

హరిజనోద్ధరణము

ద. భా. హరిజన సమావేశ తీర్మానములు

(ప్రత్యేక విలేఖరి)

వినయాశ్రమం, జనవరి 5:—

నేడు ఉదయం 9 గంటలకు శ్రీమతి రామేశ్వరీ నెహ్రూ అధ్యక్షతను దక్షిణ భారత హరిజన సమావేశము తిరిగి జరిగెను అందు హరిజనోద్ధరణకై జీవితమంతయును పాటుపడిన మండివాళ్ళ రంగయ్యనాయుని, సబ్బాని వెంకటరామయ్య, ముత్తుగారల అకాలమరణములకు సంతాపము దెలుపుతీర్మానించిరి హరిజన దేవాలయప్రవేశము కలిగించవలసినదిగా దేవాలయ ధర్మకర్తలను గోరుచు, మద్యపాన నిషేధమును అన్నిజిల్లాలకూ వర్తింపజేయవలెనని ప్రభుత్వమును గోరుచును మరికొన్ని తీర్మానములు జేసిరి. మద్రాసు కార్పొరేషనువారు తమ కింద పనిచేయు పాకీపనివారి బుణగ్రస్తతను తొలగింపవలసినదిగా గోరుచును, యీ సమస్యను నిర్వహించుటకు ఒక కమిటీని నియమించును. శ్రీ బాపినీడుగారు సమావేశకర్తలుగ నుండునట్లును తీర్మానించిరి. హరిజన సౌకర్యములు వారికే యుండవలెనని కోరిరి. హరిజనులు శాఖాభేదములు లేకుండ ఐకమత్యముతో నుండవలెననియు గోరిరి.

రాత్రి శ్రీ పర్వతనేని వీరయ్యచౌదరీగారి పాటకచేరీ జరిగెను.

ప్రపంచ రక్షణము

గిరిగారి ఉపన్యాసం

గంజాం బరంపురం, జనవరి 5:—

మొన్న సాయంకాలం యిక్కడ బహిరంగసభ జరిగింది ఈసభలో ప్రపంచరక్షణం మొదలైన విషయములను గురించి మదరాసు మాజీమంత్రి వరహగిరి వేంకటగిరిగారున్నూ ఉత్కళమాజీప్రధానమంత్రి విశ్వనాథదాసుగారున్నూ మాట్లాడారు.

"ప్రపంచంలో స్థిరంగా శాంతియేర్పడవలెనంటే అంతర్జాతీయ, పదాతి, నౌకా, విమానదళములు వుండకతప్పదు. ఇవన్నీ అంతర్జాతీయసంఘంవారి ఆధికారమునకు లోబడివుండవలెను. వీరు అన్నివివాదములు పరిష్కరిస్తూవుండవలెను. ముడిసరుకులు అన్నిదేశములకు న్యాయంగ లభించేలాగు చెయ్యవలెను. బ్రిటను లో లో కార్మికపక్షంవారి ప్రభుత్వం యేర్పడ్డాకూడా వారు మనకు స్వరాజ్యమునియ్యరు. ఈ విషయంలో అన్నిపార్టీల వారు సమానులే.-అని గిరిగారన్నారు.

ఉత్కళంలో కొయలేమనుపార్టీలోచేరిన కాంగ్రెసువారు శాసనసంఘసభ్యత్వములకు రాజీనామాలనిచ్చి మళ్లీ యెన్నికలకు నిలువవలెను-అనేతీర్మానం ఆమోదించబడెను. (ఆ. ప్రె.)

చెన్నపురి ఆంధ్రమహాసభ

16 రోజుల ఉత్సవం నిన్నటితో ముగిసింది

చెన్నపురి, జనవరి 6:—

చెన్నపురి ఆంధ్రమహాసభ రజతోత్సవాలు 16 వ రోజు నిన్నటిదిన వర్చతో ముగిసినవి. నిన్న ప్రకాశం పంతులుగారధ్యక్షతవహించారు. ఉదయం వ్యాయామ ప్రదర్శనాలు జరిగినవి. వివిధ జిల్లాలనుండి వచ్చిన వస్తాదులు ప్రదర్శనాదులలో పాల్గొన్నారు. సాయంత్రం బహుమతులు పంచబడినవి. డా॥ పట్టాభి సీతారామయ్య, అచంట లక్ష్మీపతిగారలను సభవారు శాలువలిచ్చి సమ్మానించారు. పైడిస్వామి సోదరులకు రజతపాత్ర, పశ్చేమునిచ్చి గౌరవించారు.

డా॥ పట్టాభిగారు మాట్లాడుతూ సాంబమూర్తిగారి సంకల్పాన్ని శ్లాఘిస్తూ ఆయన ముప్పదివేలు ఖర్చుపెట్టాలనుకున్నారనీ, ఆట్టి గట్టిసంకల్పము గలాయన అంతకు తక్కువ ఖర్చుపెడితే అడగాలిగాని హెచ్చుఖర్చు చేస్తే అడగవద్దని మనవిచేస్తున్నామనీ, భాషాప్రయుక్తరాష్ట్రాలు నిర్మింపబడి మాతృభాషలలో వ్యవహారములు సాగించి ఆంధ్రులు పరభాషావ్యామోహాన్ని పారద్రోల స్థిరసంకల్పులైనపుడే ఆంధ్రరాష్ట్రం వస్తుందనీ ఆంధ్రులమని చెప్పుకొని గర్వించదగియున్నదిగాని హీనంగా భావించవలసిన అవసరంలేదనీ, అటుల భారతదేశంలో ఉండే జాతులకుండే సన్నిహితత్వం మరచిపోరాదనీ, ఆంధ్రులమనేమనకు రోషం, పౌరుషం, ఉత్సాహం, ఉద్రేకం, గర్వం ఉండదగిన జేనని చెబుతూ సాంబమూర్తిగారు ఆంధ్రసభకు చేసినసేవకు ప్రశంస తెలిపారు. సభవారు 16 రోజుల ఉత్సవాల్లో పోటీలలోనూ, ఇతరవిషయాల్లోను పాల్గొని జయమొందినవారికి, రజతపాత్రలు, బంగారు పతకాలు, శాలువలు, ఇచ్చిసమ్మానించారు.

శ్రీ ప్రకాశంపంతులుగారు సాంబమూర్తిగారి బాయిగారల కార్యశీలతను ప్రశంసించారు.

గౌ॥ సోమయ్యగారు చిత్రకళా ప్రదర్శనం పోటీలో ఉత్తమచిత్రములకు చేసినవారికి బహుమతులను పంచిపెట్టారు.

శ్రీమతి గుర్జాబాయిగారు, గౌ॥ మిలను సాంబమూర్తిగారలు ఈ ఉత్సవాలలో పాల్గొన్నవారందరికి అభినందనాలు తెలిపారు. రాత్రి స్థానంవారి తులాభారం నాటకం ప్రదర్శించారు. నారదుడు టి. రామకృష్ణశాస్త్రి, కృష్ణుడు రామయ్యగారలు. స్థానంవారికి సభ తరపున శ్రీ పాద్రిమల్ల అప్పారావుగారొక రజతపాత్ర సమర్పించారని సాంబమూర్తిగారు ప్రకటించారు.

"ఈవారాళ ప్రొద్దున మెక్లీన్‌తో పండ్లు తోమితిరా?"—



"ఆహా! పండ్ల విషయమై జాగ్రత్తపడకున్న అపాయము గలుగునను విషయము మీకు బాగుగా తెలుసునే!"

పండ్ల విషయమై తాత్సారము చేయకుడు. మెక్లీన్ టూత్ పేస్టును వాడి పండ్లను ఆరోగ్యకరముగా, తెల్లగా, తళతళ మెరయునట్లు చేయుడు. ఈ పేస్టు మీ ఖర్చును తగ్గించును. దీని సువాసన మీకు ఉల్లాసము గలుగజేయును.



(అందు కుపయోగించు పదార్థములు అన్నిస్వదేశములో ఆమోదమగును.)

నెం. 2183.

అజీర్ణమునకు మరియు ప్రేగులు కడుపు వ్యాధులకు



హ్యూలెట్సు మిక్సచరు

60 సం॥ముల ఖ్యాతిగల అమోఘ నివారిణి.

మంచి కెమిస్టు లందరివద్దను, బజారులలోను, 4 ఔన్సులు, 10 ఔన్సులు సీసాలలో కొనగలరు. J 10

లండను మార్కెట్టు

(యూ. పి. కేబిల్)

లండను, జనవరి 5

స్టాక్ ఎక్స్ఛేంజిలో ధరలు స్థిరంగా నుండి వ్యాపారం బాగా జరిగెను. రబ్బరు యితరవాటాలు ధరకొంతతగ్గెను. టిన్ షేర్లు మూలలు స్థిరంగానుండెను. డచ్చు, బొగ్గు మందంగానుండెను. నాల్ట్రేలియా వ్యాపారం అస్థిరంగానుండెను.

విదేశ ధరలు

(యూనైటెడ్ ప్రెస్ టెలిగ్రామ్)

లండను పండి బంగారు

	లండను, జనవరి 5 — కడపటి ధర	నేటిధర
వెండి హాజరు	23-1/2	23-1/2
డాయిదా	23-1/2	23-1/2
బ్రౌన్సుబార్ బంగారు పౌ	8 8	8 8

లండను స్టాక్ మారకము

లండను, జనవరి 5

	కడపటిధర	నేటిధర
రూపాయిపత్రములు	8 13/16% పౌ 68 1/2	68 1/2
కాన్సోలు	2 1/2% 82-3 4	82 3/4
కన్వర్షనులోను	3 1/2% 107-1/16	107-1/16
యుద్ధపత్రములు	3 1/2 105/-	105/-
ఫుడింగులోన్	4% 114-3/4	114-3/4
బిల్లరీబాండ్లు	4% 14 1/4	114 3/8
చార్టర్డుబ్యాంకు	& 7-3 8	7-3/8
ఈస్టరను బ్యాంకు	పౌ 4 1/2	4 3/4
హాంగ్ కాంగ్ షాంగేబ్యాంకు	67/-	67/-
నేమనల్ బ్యాంకుఆఫ్ ఇండియా	31/-	31/-

న్యూయార్కు దూది

	న్యూయార్కు, జనవరి 5 — శుక్రవారము క్లోజింగు	సోమవారము క్లోజింగు
జనవరి 1942	17.40/17.40	17.50/17.50
మార్చి	17.79/17.80	7 80/17.80
మే	17.95/17.96	17.94/17 95
జూలై	18.01/18 03	18.01/18 04
అక్టోబరు	18.03/18 03	18.06/18.06
డిసెంబరు	18 07/18.07	18.09/ 8.09
మధ్యరకము హాజరు	19.13	19.14

March (High st) 18.04 at 11 10
(Lowast) 17.76 at 2 48

న్యూయార్కు మారకం

న్యూయార్కు, జనవరి 5

జనుకటి ముగింపు నేటి ముగింపు

టి. న్యూయార్కు లండనులో 4.03 1/2 4.03 1/2

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, జనవరి 5

బొంబాయి ప్రత్తిమార్కెటులో నూ పుపేళకు దర లీ క్రిందివిధముగా ఉన్నవి

బ్రోచ్ (క్రొత్తఏప్రిల్-మే 1942)	214 12	
,, జూలై-ఆగస్టు	221-0-0	
ఉప్రా (డిసెంబరు-జనవరి)	188-8-0	
,, (మార్చి-1942)	168-0-0	
,, మే	168-0-	
బెంగాలీ (డిసెంబరు-జనవరి)	180-0-0	
,, (మార్చి-1942)	182 8-0	
,, మే	183-8-0	
బ్రోచ్ ఏప్రిల్-మే అభ్యధికధర	217 0	
,, ,, అత్యల్పధర	214 12	

దూదిధరఅనుకొన్నదానికంటె మందంగా ప్రారంభమై వ్యాపారం ఎక్కువ జరుగనందున మరింత తగ్గి ముగింపు వేళకు మందంగానే యుండెను.

బొంబాయి పంటలు

బొంబాయి, జనవరి 5

గోధుమలు	(మే)	రూ 6-15 9
జనపనారజనుము	(మే)	రూ 9 4 6
వేరుసెనగలు	(ఫిబ్ర)	రూ 44-8.0

(అ. ప్రె)

కొలంబో రబ్బరు

కొలంబో, జనవరి 5:—

షీటు రబ్బరువెల చాప 56 సెంట్లు.
క్రేపు 57 1/2 ,,

శనివారంనాటి ముగింపు వెలలు అవే.

సింహళపు పంటలు

కొబ్బెర (బారువ 1-కి) రూ. 48/75
కొబ్బెరనూనె తెల్లది (యఫ్. ఓ. బి. టన్ను 1-కి) రూ. 425/00 (శాశుకం) (అ. ప్రె)

కలకత్తా మార్కెటు

(ఆఫీసియల్ టెలిగ్రామ్)

జనవరి 5, కలకత్తా 5:—

షేరు మార్కెటులో ధరలు మందంగా నుండి జేరం కొద్దిగా జరిగెను.

పెద్దాపురం దీపాల పన్ను

రేటువేయర్ల అసమ్మతి

(స్వకీయవిలేఖరి)

పెద్దాపురం, జనవరి 3:—

ఈపూరిలో రేటువేయన్న అస్పోసియేషన్ వారు శ్రీ శలపాక సత్యనారాయణ మూర్తి వకీలుగారి అగ్రాసనతను నిన్నను సమావేశమైనారు. కొత్తగా దీపపుపన్ను 3 గం. హెచ్చువేసినట్లు మ్యునిసిపల్ స్పెషల్ ఆఫీసరుగారు ప్రకటించినారు. అట్లు హెచ్చించుట అవసరములేదు, మామూలుపన్ను చాలునని యీసంఘము తీర్మానించి కొందరు పురప్రముఖులను ఒకకమిటీగా ఎన్నుకొని వారిని ఆఫీసరుగార్ని కలుసుకొని అదనపు పన్ను తగ్గించే ఏర్పాటు చేయమని కోరి యీ సందర్భమున ఊరిలోని కొట్లన్నియు మూసివేసిరి.

శ్రీ హరీంద్రనాథ చటోపాధ్యాయ, సునీతాదేవిగార్లరాక

తెనాలి, జనవరి 4:—

నాట్యకళయందు ప్రఖ్యాతిగాంచిన శ్రీ హరీంద్రనాథ చటోపాధ్యాయ, శ్రీమతి సునీతా దేవిగార్లు తెనాలికివచ్చిరి. తెనాలిన్యాయవాద ప్రముఖులు శ్రీ వేదాంతం లక్ష్మీనారాయణ బి. యల్. గారు వారికి ఆతిథ్యమొసంగిరి. నిన్నటిరోజున తెనాలి లాలా లజపతి రాయ్ క్లబ్బులో శ్రీ రావి సత్యనారాయణ చౌదరి వైర్మన్ గారి అధ్యక్షతను బహిరంగసభ గావింపబడెను. శ్రీ హరీంద్రనాథ చటోపాధ్యాయగారు రస్యానురించి అచ్చటి విజ్ఞానాభివృద్ధిని గురించి విపులముగా మాట్లాడిరి. నిన్నటిరాత్రి తెనాలి సత్యనారాయణ టాకీసు హాలులో శ్రీ హరీంద్రనాథ చటోపాధ్యాయగారును, శ్రీమతి సునీతా దేవిగారును నాట్యకళా ప్రదర్శనము గావించిరి. శ్రీ చటోపాధ్యాయగారికి తెనాలి పట్టణయువజనసంఘంవారు శ్రీ రావి సత్యనారాయణచౌదరిగారి అధ్యక్షతను స్వాగత పత్రము సమర్పించిరి. చెన్నపురిలో శ్రీ చటోపాధ్యాయగారు నిర్మింపనున్న కళా మందిర మహోద్యోగమునకు రు. 175 లు సభలో సమర్పింపబడెను. శ్రీ చటోపాధ్యాయగారు కృతజ్ఞతను తెలియజేసిరి.

ఆంధ్రరాష్ట్ర రిజిష్టర్డు ఆయుర్వేద వైద్యసంఘ కార్యవర్గ సమావేశము

తెనాలి, జనవరి 4:—

ఆంధ్రరాష్ట్ర రిజిష్టర్డు ఆయుర్వేద వైద్యసంఘ కార్యవర్గసమావేశము ప్రాణాచార్య శ్రీ. సంగనాచార్యులుగారి అధ్యక్షతను జరిగి జనవరి ఆఱుశనివారములలో మహాసభను తెనాలిలో జరుపుటకుగాను ఆహ్వానసంఘము ఏర్పాటుగావించుచు, సదరు ఆహ్వానసంఘమునకు శ్రీ రావి సత్యనారాయణచౌదరీ వైర్మన్ గారు అధ్యక్షులుగను, డా॥ యం. రామకోటేశ్వరరావు డా॥ చుండు సుబ్బారావుగార్లు కార్యదర్శులుగను ఎన్నుకొనబడిరి. మార్చి నూపమునుండి జూను నూపమువరకు తెనాలిలో వేసంకరగతులు ఏర్పాటు జేయుటకును, బి, ఫార్మసు ఫైద్యుల రిజిష్ట్రేషన్ యొక్క కాలపరిమితి 1 సంవత్సరమునకు పెంచవలసినదిగా మదరాసు ప్రభుత్వంవారిని కోరుచు తీర్మానము గావించిరి.

వేరుసెనగలు

చెన్నపురి, జనవరి 6

కడప జిల్లా 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు	
ఖుర్రా పప్పు అఫీషురకం	31-9-0 32-4-0
స్థానిక రకం	
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకొండి 500 పౌండు గలది 1-కి) వెల చెక్కుధరకం	62-0-0
కోటరి	65-0-0 67-0-0
ఎక్స్ పెల్లర్	
టెంకాయనూనె కొండి పెనాంగ్ 500 పౌండు గలది వెల	కొలంబో 84-0-0
ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు	
ఫర్ ఇంగ్లీషు కొండి 500 పౌండులు గలది	1-కి రకం 81-0-0

చక్కెర ధరలు

ఫ్యాక్టరీ	స్టాకులేదు
కానూరు	32-10-9 33 14-9
నెయ్యూరు	స్టాకులేదు
పామర్లకోట	32-12-9

వెండి బంగారు ధరలు

చెన్నపురి, జనవరి 6:—

పవరను 1-కి (టోపధర)	32-5-0
పవరను 1-కి (చిల్లరధర)	32-5-6
బిందుబార్ గోల్డు తులా 1-కి (రెడి)	47 3-0
,, ,, (వాయి)	47-6
గోల్డుమోసా తులము 1-కి	46 12
సీమ వెండి తులము 100-కి (రెడి)	71-0
వెండి ,, (వాయి)	64-14
వెండి తులం 1-కి	0-11-6

మదరాసు రేడియో

8-1-1942)

మదరాసు స్టేషను

(వి. యు. యం. 211 మీటరులు 41-27 మీటర్లు) ఉదయం 7-30 గం. తెలుగులో వార్తలు. 7-40 గం. తమిళములో వార్తలు. 7-50 గం. వర్తమాన విషయాల ప్రసంగం, లేదా సంగీతం. 8-0 గం. ఇల్లాలురికార్డులు. 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8 25 గం. శ్రీ ఏ. యజ్ఞనారాయణ శాస్త్రి (ఫిడేలు) 9-0 గం. ముగింపు.

2 వ ప్రసారం. మధ్యాహ్నం: 1-0 గం. శ్రీ జి. యస్. విజయరావు (గాత్రం) 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీమతి పి. ఏ. పెరియనాయకి (గాత్రం) 2-0 గం. తమిళమున వార్తలు. 2 5 గం. తెలుగులో వార్తలు. 2-10 గం. శ్రీ టి. ఆర్. సోమసుందరంపిళ్లై (గాత్రం) 2-40 గం. భజనరికార్డులు. 3-0 గం. ముగింపు.

(211 మీటర్లు)సాయంకాలం: 4-0 గం. పిల్లలకై విద్యావిషయిక ప్రసారం (తమిళం) 4-30 గం. యూరోపియను సంగీతపు రికార్డులు. 5-0 గం. శ్రీ ఏ యజ్ఞనారాయణ శాస్త్రి (ఫిడేలు) 5-45 గం ఇటీవల రికార్డులు. 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. శ్రీ టి. ఆర్. సోమసుందరంపిళ్లై (గాత్రం) 6-30 గం. శ్రీమతి జి. ఆర్. విశాలాక్షి (గాత్రం) 7-0 గం. తిరుచినాపల్లిలో వలె. 7-25 గం. వాణిజ్యవార్తలు. 7-30 గం. తెలుగులో వార్తలు. 7-45 గం. తమిళమున వార్తలు. 8-0 గం. తిరుచినాపల్లిలోవార్తలు. 9-15 గం. స్థానికవార్తలు, ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం. ఏ. యఫ్. విమానాలచర్యల విమర్శ. 9-55 గం. బి. బి. సి. ప్రసార ప్రకటనం. 10-0 గం. నుండి 37.34 మీటర్లు. 10-30 గం. ముగింపు.

(60.98 మీటర్లు.) సాయంకాలం: 4 గం. నుండి 5-45 గం వరకు 211 మీటరులోవలె. 5-45 గం. విరామం.

67-34 మీటర్లు.) 5-0 గం. నుండి 5-5 గం. వరకు 211 మీటర్లలో వలె 5-5 గం. నుళియాశంలో వార్తలు 6-15 గం. గ్రామీయులకై ప్రసారం. (తెలుగు) 6-45 గం. నుండి 7-45 గం. వరకు 211మీటర్లలో వలె. 7-45 గం. గ్రామీయులకై ప్రసారం. 8-0 గం. నుండి 9-30 గం. వరకు 211 మీటర్లలోవలె. 9-30 గం. శ్రీమతి టి. ఆర్. విశాలాక్షి (గాత్రం) 9-45 గం. నుండి 9-55 గం. వరకు 211 మీటర్లలోవలె 9-55 గం. ఆర్కెస్ట్రా రికార్డు. 10-0 గం తిరుచినాపల్లిలోవలె. 10 30 గం. ముగింపు.

* * *

తిరుచినాపల్లి స్టేషను

2 వ ప్రసారం (396 మీటర్లు.) ఉదయం 7-30 గం. సంగీతం. 7-40 గం. తమిళమున వార్తలు. 7-50 గం. శ్రీమతి యస్. సరస్వతి (గాత్రం) 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-25 గం. ఫిలింపాటల రికార్డులు. 9-0 గం. ముగింపు.

2-వ ప్రసారం. మధ్యాహ్నం. 1-0 గం. గ్రామఫోను రికార్డులు. 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీ యస్. యస్. నటేశయ్యరు (గాత్రం) 2-0 గం. తమిళమున వార్తలు. 2-15 గం విద్యావిషయిక ప్రసారం. 2-30 గం. ముగింపు.

3-వ ప్రసారం. సాయంకాలం 5-0 గం. శ్రీ యస్. యస్. నటేశయ్యరు (గాత్రం) 5-45 గం. సంగీతపాఠం 6-15 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. గ్రామీయులకై ప్రసారం. 6-30 గం. శ్రీమతి యస్. సరస్వతి (గాత్రం) 7-0 గం. త్యాగరాజ ఉత్సవం, శ్రీ మునిపి సుబ్రహ్మణ్య అయ్యరు (గాత్రం) తిరువాడినుండి ప్రసారం. 7-45గం. తమిళమున వార్తలు. 8 0 గం. త్యాగరాజ ఉత్సవం, శ్రీ చిత్తూరు సుబ్రహ్మణ్యపిళ్లై (గాత్రం) (తిరువాడి నుండి ప్రసారం.) 8-45 గం. శ్రీ టి ఆర్. మహాలింగం (మురళి) (తిరువాడినుండి ప్రసారం.) 9-20 గం ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం. గ్రామఫోను రికార్డులు. 9-55 గం. బి. బి. సి. ప్రసార ప్రకటనం. 10-0 గం. త్యాగరాజ ఉత్సవం. శ్రీ జి. యస్. నారాయణస్వామి (నాగస్వరం) తిరువాడినుండి ప్రసారం.) 1-30 గం. నుండి 2 గం.

వ్యాయామక్రీడలు

బాడ్మింటన్ టోర్నమెంటు

బాపట్ల, జనవరి 4:—

బాపట్లతాలూకా, కొరుమానుగ్రామములో శ్రీ కొమరూనక్లబ్ వారు బాడ్మింటన్ పందెపు పోటీయును, ఇద్దరి పోటీయును, జరిపిరి. గుంటూరు, బాపట్ల, పచ్చలతాడిపర్రు, నిడుబ్రోలు, కొండపాటూరు, పుదలను గ్రామములవారు పోటీలో పాల్గొనిరి. ఐదుగురి జట్టు పోటీలో శ్రీ శివాజీ క్లబ్ బాపట్లవారున్ను, యిద్దరి పోటీజట్టులో డి పిట్రి క్లబ్ బోర్డు వారున్ను, జయము పొందిరి. శ్రీ శ్రీ హరిరావుచౌదరిగారు, (జిల్లాబోర్డు మానేజరు) గెలుపొందిన జట్లకు బహుమతులు బహూకరించిరి. ఐదుగురి జట్టు పోటీలో కడపటి పోటీకి నిల్చినవారు, పచ్చలతాడిపర్రువారున్ను, యిద్దరి పోటీలో కడపటికి నిల్చినవారు నిడుబ్రోలువారున్ను అయిరి. మొత్తము పదిహేడుజట్లు ఐదుగురి పోటీలోను, 16 జట్లు ఇద్దరి పోటీలోను పాల్గొనిరి.

కోవెలకుంట్ల తాలూకా శిస్తు వసూళ్లకు అప్పులకు వాయిదా

కోవెలకుంట్ల, జనవరి 3:—

కోవెలకుంట్ల తాలూకాలో తగినంతవర్షం లేదందునను పంటలు సరిగా పండకపోవుట చేతను, రేతపైర్లు బొత్తిగా పండకపోవుట చేతను తాలూకాపంటల అవుటుటర్ను చాలా తక్కువగా నుండుటచే కర్నూలుజిల్లా కలెక్టరు దొరవారైన శ్రీ టి. యస్. రాజయ్య, బి. ఎ. గారు ఈ తాలూకాలో 32 గ్రామములు బౌంకఫిర్కా 1 చెర్లోపల్లి 2. చెన్నంపల్లె 3. సింగవరపల్లి 4 బొకు 5 మెట్టుపల్లి 6 నిచ్చెనమెట్ల 7 అన్నవరం 8 వేముల పాడు 9. కుండ్లసింగవరం 10. రామవరం 11 కొత్తపల్లి 12. కుసుకుంట్ల కోవెలకుంట్ల ఫిర్కా:—13. చిన్నకొప్పర్ల 14 కల్లంపాడు 15 లింగాల 16 పెద్దకొప్పెర్ల 17 కలుగొట్ల 16 జోలదరాశి 19 మంసీలిర్ల గోవిందిన్నె 20. మొగలాయి ఉప్పలూరు 21 కొలనటూరు 22 అమడాల 23 బిజినవేముల 24. భీమునిపాడు 25 చింతకుంట, 26 తేనమూరు 27 సొదరదిన్నె 28 గుండుపాసల 29 కంపమల్ల 30 కిష్టపాడు 31 కోవెలకుంట్ల 32 పాట్టిపాడు గ్రామములకు, శిరువెళ్లతాలూకాలో 1. అహోబిలం 2. బచ్చుపల్లి 3 టి. లింగందిన్నె 4. చిలకలూరు 5. రామనాథం 6. యస్. కొలూరు 7. తేళ్ళపురి 8 పసులపాడు 9. ముత్యాలపాడు గ్రామాలకు 1942 వ సంవత్సరంజనవరి నిస్తును ఏప్రేలు 1942 వరకు వాయిదా వేసిరి. ఆరీతిగానే కోవెలకుంట్ల తాలూకాలోని క్రిష్టిపాడు, పెద్దకొప్పెర్ల, కోవెలకుంట్ల గ్రామములలో ప్రభుత్వమునకు చెల్లించవలసిన అప్పులను 1942 సంవత్సరము ఏప్రేలువరకు వాయిదా వేసినట్లు తెలియుచున్నది.

ఈ తాలూకాలో సంభవించిన క్షామ కారణముగాను కూలీలకు పనులు కల్పించుటకును, వారికి జీవనోపాధి కలుగజేయుటకుగాను రోడ్డుపనులు పెట్టుటకు గవర్నమెంటువారు ఆలోచనలు చేయుచున్నట్లు తెలియుచున్నది.

ఈ తాలూకాలో పైకనపరచిన గ్రామములకు ప్రభుత్వమువారు, పన్నులు వసూలు చేయకముందే పూర్తి రెమిషనులు యివ్వవలసినదని రైతులు గవర్నమెంటువారిని ప్రార్థించుచున్నారు.

ఆరవరాష్ట్రీయ ఇరిగేషన్ కన్సర్వేషన్ సీసబార్డినేట్సు మహాసభ

బెజవాడ, జనవరి 2:

ఆరవ రాష్ట్రీయ ఇరిగేషన్ కన్సర్వేషన్ సీ సబార్డినేట్సు, మదరాసు, పి. జిల్లాయు. వార్షిక మహాసభ 'దుర్గావిలాస్' నందు నిర్విజయముగా జరిగినది. ఈ మహాసభకు శ్రీయుతే కె. ఆచార్యులు ఎగ్జిక్యూటీవు ఇంజనీయరు, అధ్యక్షతత వహించిరి.

ఈ మహాసభవారు ఎక్కువ విద్యాధికులుగా నున్నవారికి ప్రస్తుత వేతనములు సరిపోవనిన్ని నూతనస్కేలు ఏర్పాటుచేయవలయుననిన్ని, కన్ట్రిబ్యూటరీ ప్రావిడెంటు ఫండు స్కీము ఏర్పాటుచేయవలయుననిన్ని ప్రభుత్వమువారిని కోరుచు తీర్మానించిరి.

అధ్యక్షులు శ్రీ కె. ఆచార్యులుగారు సంఘ ఆవశ్యకతను గురించిన్ని, అమూల్యమైన సలహాలు నొసంగిరి. యీ దినవారిని రాజోవు వార్షికము కార్యకర్తలుగా ఏకగ్రీవముగా ఎన్నుకొనిరి.

శ్రీయుతులు జి. శ్రీరాములు (అధ్యక్షులు) ఎం. చక్రధరరావు (కార్యదర్శి- కోశాధికారి) ఎం. శివానందశర్మ (సహాయ కార్యదర్శి) పి. రామచంద్రరావు, ఎం. సూర్యనారాయణ, టి. వి. శేషయ్య, వి. సుందరరామయ్య, ఎస్. వి. నరసయ్య, ఎం. సంతపరావు, ఆర్. భుజరాజు, షేకుహుసేన్ అహమద్ గార్లును ఏకగ్రీవముగా ఎన్నుకొనబడిరి. శ్రీ మంచర్ల చక్రధరరావుగారి అభివందనములతో సభ ముగిసినది. (ఇ. వి.)

కొణికిళ్లగ్రామ్మరైతుల సభ

జనవరి 4:— నిన్నటిరాత్రి 7 గంటలకు బంగోలు తాలూకా కొణికిగ్రామ రైతులసభ శ్రీ గట్టు కోటేశ్వరరావుగారి అధ్యక్షతన కింద జరిగింది. ఆ సభలో జిల్లా రైతుసంఘ ప్రధానకార్యదర్శి బాచిన సుబ్బారావుగారు జాతీయ అంతర్జాతీయ సమస్యలు దేశంలోని రైతు కూలీ సమస్యలనుగురించి విపులంగా ముచ్చటించి రైతులంతా రైతుసంఘాలలో చేరి రైతు ఆర్థిక రాజకీయ హక్కులకొరకు పోరాడవలెనని కోరిరి. (ఇ. వి.)

ఎందువలన



ఆస్ప్రో

కోట్లకొలది హిందూగృహాల్లో అధిక వ్యాప్తిగల ఔషధంగానున్నది.

ఇటీవలి వైద్యచరిత్రలో "ఆస్ప్రో" ఒక్కటే కోట్లకొలది హిందూదేశీయుల ఆరోగ్యముకొరకు తనవంతు నిర్వహించినది. వ్యాధి వేదనలు పారకమునుపే, దానిని నిలిపివేయుటప్రతి పురుషునకును, ప్రతి స్త్రీకిని, ప్రతి శిశువునకును సాధ్యమగునట్లు "ఆస్ప్రో" చేసినది. ఇది అపాయరహితమైనది; శీఘ్రముగా నొప్పిని హరించునది. ఇది హృదయమునకుగాని, కడుపుకుగాని హాని కలిగించదు. వయసుతోను, స్త్రీ పురుష భేదముతోను, అవసరములేకుండ, దీనిని ఎవరయినసుసరే సేవించవచ్చును. దీనికిగల అద్భుతమైన "సీల్‌డైట్" ప్యాక్ మూలమున గాలి, చెమ్మ, శీతోష్ణములు: వీటివలన దీనిలోని వ్యాధి నివారకగుణమునకు భంగము కలుగదు. దీనికిరోదు, మూడు బిళ్లల ఖరీదు ఒక అణా. ప్రజాదరముపొందుటలోను, గుణమిచ్చుటలోను "ఆస్ప్రో"లో సమానమైన ఔషధము వేరొకటిలేదని మీకే తెలియగలదు.

ఒకఅణా ఖరీదుగల "ఆస్ప్రో" నొప్పిని నివారించును, జ్వరమును శీఘ్రముగా నిలుపును.

2 బిళ్లలు మలేరియాను పోగొట్టును.
2 బిళ్లలు తలనొప్పులను 5 నిమిషములలో నివారించును.
2 బిళ్లలు జ్వరమును 10 నిమిషములలో తగ్గించును.
2 బిళ్లలు పండ్లపోటును పార్శ్వపునొప్పిని తక్షణము ఆపును.
2 బిళ్లలు నరములనొప్పిని అప్పుడే పోగొట్టును.
2 బిళ్లలు మీకు హాయిఅయిన నిద్ర నొసగును.
2 బిళ్లలు శ్రీల ఋతుశూలలను నివారించును.
2 బిళ్లలను పుక్కిలించిన, గొంతునొప్పులను మాయముచేయును.
2-3 బిళ్లలు పరిసెమునుగాని, ఇన్ఫ్లుయెంజానుగాని హరదార్చును.
2-4 బిళ్లలు కీళ్లనొప్పులను, నరముల మంటలను, కీళ్ళమంటలనుపోగొట్టును.

ఒక్కొక్కప్పుడు మామూలు బిళ్లలలో, కొద్దిరోజులలోనే వ్యాధి నివారక గుణము సడలిపోవును

ఆస్ప్రో "సీల్‌డైట్" ప్యాక్‌లో కొన్నియేళ్ళవరకు తాజాగా

"ఆస్ప్రో" బిళ్లలు ప్రపంచ ప్రసిద్ధమయిన "సీల్‌డైట్" ప్యాక్‌లో విడివిడిగా ప్యాకింగ్ చేయబడినవి; అందువలన వాటికి నీరు తగలదు; చెమ్మ సోకదు; తడికాదు. అనగా ఆ బిళ్లలకు శీతోష్ణమువాడ లేదనియు, మీరు ఎక్కడనున్నను, సరాసరి ప్యాకెట్‌లో తయారయిన శుద్ధమయిన బిళ్ళను మీరు లభింపగలరనియు అర్థము. మీరు, ఒక "సీల్‌డైట్" ప్యాక్‌ను ఒకట్లాను బిళ్లలో మంచి పరిశీలించుచూడుడు; బిళ్లలు పొడిగానేయున్నట్లు మీకు తెలియును.

మోతాదు: 1 బిళ్ళ 6 యేండ్లు పైబడినపిల్లలకు. 1/2 బిళ్ళ 3 మొదలు 6 ఏండ్లలోపు పిల్లలకు. పసిబిడ్డకూడ "ఆస్ప్రో"ను నిర్భయంగా సేవించవచ్చును.

వెం.—3 బిళ్లలు అ 1. 30 బిళ్లలు అ 10. అన్నిచోట్లను అమ్ముబడును.

డిస్ట్రిబ్యూటర్లు: జె. ఎల్. మారిసన్, సన్ అండ్ జోన్స్ (ఇండియా) లిమిటెడ్, పో: బా. 1370. మద్రాసు. (పోను 3126): (బ్రాంచి ఆఫీసులున్ను)

B III. T6

ఆస్ప్రో గుండెకుగాని కడుపుకుగాని హాని చేయదు

తిరువాడిలో త్యాగబ్రహ్మ మహోత్సవములు

95 వ ఆరాధన

బెజవాడ గోపాలరెడ్డిగారు ఉత్సవములను ప్రారంభించుట

తిరువాడి, జనవరి 5:—

మాజీ మదరాసు కాంగ్రెసు సైనికస్వపరిపాలనమంత్రి బెజవాడ గోపాలరెడ్డిగారి వారి తిరువాడిలో త్యాగబ్రహ్మ మహోత్సవములను 95 వ ఆరాధనను ప్రారంభించారు. ఆసభలో వారిలాగు చెప్పారు:—

"ఇతరమతములకు దేశములకు చేరినవారి విజ్ఞానమును భారతీయులెన్నడూ బహిష్కరించలేదు. మొగలాయిచక్రవర్తులు తీసుకొనివచ్చిన శిల్పిపద్ధతులకు భారతీయులు అసమ్మతి తెలుపలేదు. పాజహాను చక్రవర్తి ఆగ్రాలో కట్టించిన తాజమహలును ఇండియాలో అన్నిమతాలవారున్ను ప్రతిదినము వేలకొలది గా చూసి ఆనందిస్తూనే వున్నారు. దేశీయ సంగీతములకు మన మధికమైన ప్రోత్సాహమును కలిగించవలెనుగాని విజ్ఞాన అభివృద్ధికలిగి సంతమాత్రం బహిష్కరించరాదు.

ప్రవ్యబహుళపంచమినాడు మహాభక్తుడైన త్యాగరాయలవారు స్థితిరువాడిలో భౌతికదేహమును వదిలారు. అందువల్ల ప్రతిసంవత్సరము పుష్య బహుళపంచమినా డిక్కడ మహావైభవంతో వారి భక్తులందరూ వారి ఆరాధనను జరుపుకుంటున్నారు. త్యాగరాజస్వామి భక్తిమహిమ అపారము. అది లోకభరితమైనదిగాని నష్టకరమైనదికాదు. సౌందర్యమునకు భక్తికి వీరు సామరస్యమును కలిగించారు. వీటి సమ్మేళనంవల్ల అత్యధికమైన ఆనంద పారవశ్యం కలుగుతుందని వీరు నుడివారు. వీరు సంగీతామృత మహోదధిలో మునిగిపోయారు. వీరు సంగీతమును శ్రీ రామచంద్రప్రభునకు సమర్పించారు. సంగీతంవల్లనే వీరిజీవితమునకు చరితార్థత కలిగింది. ఇది వీరివల్ల మనకు లభించిన నిక్షేపం. వీరి కృతులను వినటవల్ల చెవులకు మనస్సుకుకూడా మహదానందము కలుగుతుంది. మనస్సులో అతిపవిత్రములైన భావపరంపరలుకూడా కలుగుతాయి. పరమపురుషార్థమును కూడా యివి మనకు కలిగించగలవిగా వున్నాయి.

లలితకళలన్నిటిలోను గానము మిక్కిలి సున్నితమైనది. గానమువల్ల కలిగినంత అధికముగా భావోద్రేకము శిల్పము, చిత్రలేఖనము, కవిత్వము కూడా గాంచలేవు. త్యాగరాయులవారి కీర్తనలను మదరాసు ప్రెసిడెన్సీలోని ప్రజలందరూకూడా అత్యధికముగా ఆదరిస్తున్నారు. వీరు భక్తి జ్ఞాన వైరాగ్య సంపన్నులు. వీరిభక్తి నిష్కాల్యుష్యమైనది. వీరు శ్రీరామచంద్రుని సాక్షాత్కారమును తప్ప మరికోరికను కోరలేదు. వీరు కేవలము భగవదనుగ్రహమునమాత్రమే కోరారు. అందువల్లనే వీరి పట్ల ప్రజలకందరికి భక్తిమైన పూజ్యభావం యేర్పడ్డది. వీరికి శాశ్వతమైన కీర్తి కలిగింది. ప్రతిసంవత్సరము యీ పవిత్రదినమున వేలకొలది ప్రజలు అనేకవిధములుగా వీరి ఆరాధనలలో పాల్గొంటున్నారు. వీరి లో భక్తికవిత్వము సంగీతశాస్త్రపరిజ్ఞానములు వీననివాడుకూడా వున్నందున వివిధప్రకృతులవారందరుకూడా వీరిని ఆరాధిస్తున్నారు.

ఉత్తరమున గంజాంజిల్లా బరంపురంనుంచి దక్షిణమున తిరువాంకూరు సంస్థానమునందలి త్రివేండ్రమువరకుకూడా వీరికృతులు వ్యాపించాయి. త్యాగరాయులువారాంధ్రులు, వీరు తెలుగులోనే కృతులున్నవారాలు. అయినప్పటికీఆ గ్రంథములు మాత్రమే కాకుండా తమిళ, కేరళ, కర్నాటక భాషలను మాట్లాడేవారు కూడా వీరి కృతులకు జోహారులొనర్చుతున్నారు. ఇట్టి గొప్ప గౌరవమును బడయగలిగినవారు మరెవరూ కానబడరు. వీరు కర్నాటక గానంలో ప్రవీణ తెలుగు కృతులును, తమిళులైన సంగీత విద్వాంసులు తిరువాన్కూరు సంస్థానంలోకూడా పాట కచ్చేరీలో పాడుతూనే వుంటారు.

వీరి జీవితచరిత్ర మనకు సరిగా లభించలేదు. స్వీయచరిత్రలను వ్రాసేపద్ధతి మన పూర్వీకులకు లభించలేదు. వీరు రచించిన కొన్నికృతులవల్ల వీరి జీవితమునకు సంబంధించిన కొన్ని అంశములను మనము తెలుసుకోగలుగుతున్నాము. కొన్నిటిలో వీరు భగవంతునితో వాదిస్తారు. కొన్నిటిలో భగవంతునిపైని కోపగిస్తారు. దర్శనమిమ్మని కొన్నిటిలో దీనంగా ప్రార్థిస్తారు. కొన్నిటిలో ఆనందపారవశ్యము కనబడుతుంది. కొన్నిటిలో అధికమైన నిరాశకనబడుతుంది. వీరు సంస్కృతములో కృతులను వ్రాయలేదు. సామాన్యప్రజలకు కూడా సులభంగా తెలిసేలా తేటతెలుగులోనే వ్రాశారు. సామెతలు లోకోక్తులు మొదలైనవాటి నన్నిటిని వీరు వుపయోగించారు. వీరు వ్యాకరణమును పాటించలేదు. భావమునకే ప్రాధాన్యమునిచ్చారు. తుచ్ఛమైన కామోద్రేకమును కలిగించి పచ్చిపచ్చి శృంగారపు పాటలలోపడి నలిగిపోతూవున్న సంగీతము వీరువుద్ధరించి పరమపవిత్రమైనభగవద్భక్తి దానికి స్థానము లేర్పరిచారు. వీరు రాగము సంఖ్యను వృద్ధినొందించారు. వీరి కీర్తనలు రాగాలాపనకు అధికమైన అవకాశంవుంది. వీరి కీర్తనలలో చాలాభాగం మనకప్పుడు లభించలేదు. 72 మేళ కర్తలలోను 4 మేళకర్తలలో వీరు 195 రాగములకు వుపయోగించారు.

సంగీతం విషయంలో ముస్లిములకు హిందువులకు వివాదములు కలగడమే చాలా విచారకరమనుకుంటాం. అయిప్పుడు హిందువులలో ఆగ్రాంలకు తమిళులకుకూడా వివాదములకలగడం మిక్కిలి విషాదకరమనడానికేమీ సందేహం లేదు. ఈనాడు ముస్లిములలోను, తమిళులలోను కొద్దిమందిమాత్రమే కలిగిస్తున్నారు. ప్రాచీనకాలంలో భారతదేశం వివిధ విజ్ఞానాలకు కేంద్రస్థానంగా వుండి. హిందువులు ముస్లిములు, తమిళులు ఆర్యులను దేశమంతటినుంచి తరిమివేయడం యెంతమాత్రం సాధ్యంకాదు. ఇతర విజ్ఞానములు మనదేశంలోకి వచ్చినందువల్ల విజ్ఞానమునకేదైనమైనప్పటిక

బెజవాడలో 144 సెక్షను

ఆంధ్రపత్రిక

హిందూమహాసభా నాయకుల విడుదల

లిబియాయుద్ధ

సోలుంనుండి ఇటాలియనులు ఖాళీచేయుట

హాల్ఫయా ప్రాంతమున తీవ్ర బ్రిటిషు విమానదాడి

కెయిరో, జనవరి 5:—

మధ్యప్రాచ్య సైన్యాధికారులు ఇట్లు ప్రకటించిరి:—

జెడ్బయా ప్రాంతమున మన సంచారదళములు విమానములు శత్రువుపు ఒత్తిడి కలిగించుచుండినవి ముఖ్యంగా పడమటిమార్గములపై ఒత్తిడి హెచ్చింపబడెను. బార్డియాలో మరి 500 మంది ఖైదీలు చిక్కిరి దీనితో మొత్తం ఖైదీల సంఖ్య 7500 అయింది. బార్డియాను లొంగదీసుకొన్నమీదట తూర్పు పైకిసాగి మిగిలిన ఆఖరు శత్రు ప్రతిఘటన ప్రదేశమైనట్టి దృష్టిమరలినది. హాల్ఫయాను రక్షించుచున్న దక్షిణపు శత్రుస్థానములపై నిన్న మన విమానములు ఎడతెగక, తీవ్రముగా దాడిజరిపినవి.

రోమ్ ప్రకటన

రోమ్, జనవరి 5:—

సోలుంపద్ద ఆక్సిసువారి స్థానములపైబ్రిటిషు విమానములు శతఘ్నులు తీవ్రంగా ప్రయోగింప బడినవని ఇవాళటి ఇటాలియను ప్రకటన తెలిపినది. జెడ్బయా ప్రాంతమున చెప్పదగిన ముఖ్యసంగతి ఏమీలేదు. సిసిలీ లో కాస్టెల్ వెట్రానో పట్టణంపై బ్రిటిషు విమానదాడి జరిగినదని ఆ ప్రకటన తెలిపినది.

లిబియాలో పెద్ద యెత్తున యుద్ధచర్యలు జరగలేదని జర్మనుప్రకటన తెలిపినది.

బార్డియాలో 650 మంది

న్యూజిలాండర్లు విడిపింపబడిరి

కెయిరో, జనవరి 5:—

బార్డియాలో విడిపించబడిన 1100 మంది బ్రిటిషు ఖైదీలలో 650 మంది న్యూజిలాండర్లు. తక్కినవారిలో చాలామంది టాంకు బలగములకు చెందినవారు. హాల్ఫయా సరిహద్దు స్థానము ఒంటరై పోయిన ఆక్సిసు బలములో 7 వేల మంది యున్నారనిన్నీ, బార్డియాలో కంటె ఎక్కువమంది జర్మనులు అక్కడ ఉన్నారనిన్నీ బార్డియాలో దొరికిన జర్మను ఖైదీలు తెలిపిరి.

సోలుంను ఇటాలియనులు పూర్తిగా

ఖాళీ జేసిరి

లండన్, జనవరి 5:—

లిబియా సరిహద్దున సోలుంలో మిగిలిన ప్రాంతమును తాము ఖాళీచేసినట్లు ఇటాలియనులు తెలిపిరి. బార్డియా పతనానంతరం అట్టి చర్య సహజమేనని లండనులోని నిఘా వర్గములు సోమవారంనాడు వ్యాఖ్యజేసిరి. తాము రక్షించుచుండిన సోలుం ప్రాంతమునుండి ఇటాలియనులు ఉపసంహరిస్తే, హాల్ఫయా కనుమను సులభంగా రక్షించ వీలగుటయా అక్కడి స్థలరూపమున్నది. జెడ్బయాచుట్టూ యెక్కడ సామగ్రి ఉంటే అక్కడ తోమెల్ సేనాని బలములు స్థిరపడుచున్నవి

బ్రిటిషు విమానచర్యలు

కెయిరో, జనవరి 5:—

బ్రిటిషు మధ్యప్రాచ్య విమానశాఖనారిట్లు ప్రకటించిరి:—

"వాతావరణస్థితి అనుకూలంగా ఉన్నా, ఆదివారంనాడు జెడ్బయా యుద్ధప్రాంతమున మన పోరాట మాపములు చురుకుగ తిరుగుచూ, శత్రుపైభల్లు నెదిరించి, తొలు నష్టపడకుండా అనేక శత్రువిమానములకు నష్టం కలిగించినవి. వాతావరణస్థితివల్ల బాంబర్లుపని తక్కువగానుండెను. కాని అనేక బాంబర్లు, స్వతంత్ర ప్రాంచిదళముతో సహా, హాల్ఫయాలో శత్రుస్థానములపై గట్టి దాడి జరిపినవి. గాలిబూరుపై చాలా ఎత్తున తిరుగుచుండిన ఒక శత్రుపరిశీలన విమానమునకు విమానభక్షశతఘ్నులు ప్రయోగించిన గుండ్లు తగిలినవి. అది ఆఖరున కూలినప్పుడు 4 వేల అడుగుల ఎత్తున నుండెను. క్రింద కాలిపోవుచున్నట్లుండెను. జనవరి 3-4 రాత్రిబ్యూంటిలో హాల్ఫాకద్ద సరఫరాడిపోలు, బారకాసులు, లారీలపై బాంబులు వేయబడినవి. అదే లక్ష్యములపై మందు దినము గూడ దెబ్బ తగిలించబడెను. పెట్రోలు టాంకులు లారీలు నాశనమొనర్చబడెను. బారకాసులకు సూటిగా బాంబులు తగిలినవి. శనివారం రాత్రి సలామిస్‌లోని జలాంతర్గామి స్థావరముపై దాడి జరుపబడెను. బాంబులు ఆస్థానరముపైనను, ఆయుధ కర్మాగారములపైనను పడినవి. పెద్దనుంటలు లేచినవి.

ఆదివారంనాడు, ముందురాత్రి మాల్టాపై శత్రువిమానములు దాడి జరిపినవి కొంతి నష్టం కలిగినవి. ఒకజంకరువిమానము మందు చూ సముద్రంలో కూలెను. ఇతర శత్రువిమానములు చాలా పారిపోయినవి

ఈ చర్యలలో మన విమానమేదీ నష్టపోగాలేదు.

విషీ అధికారం మరణం

శవం రైల్వేలైనుమీద పడియుండెను

విచారణ ఉత్తరువు చేయబడెను

విషీ, జనవరి 5:—

విషీమంత్రిత్వర్గ ఉద్యోగి యం. వై. పారింగారి శవము యీవాళ ఫ్లాంజాయిస్ నోవాయిస్టేషను సమీపమున రైల్వేలైను మీద పడియుండెను. పారింగారి యే సందర్భమున మరణించిరో యీ కారణాలు తెలియబడలేదు. వారు స్వతంత్ర మీద ట్రాయికి వెళ్లి తిరిగివస్తూ యుండిరి. పారింగారి దేహం ముక్కలుముక్కలుగా రైల్వేలైనుపైన పడియుండెనని విషీ వార్తా సంఘం తెలుపుచున్నది.

వీరు క్యాబినెటు ప్రధాన ఉద్యోగి కాకపూర్వం పరిశ్రమశాఖలో యం. పూచాగారి క్రింద ఉద్యోగిగా నుండిరి.

తనతో పనిచేసిన పారింగారు చనిపోయినవార్త వినగానే ప్రస్తుతం పారిసులోనున్న మంత్రి యం. పూచాగారు, పారింగారి మరణమునకు కారణము తెలిసికొనేందుకు విచారణ జరపాలని ఉత్తరువు చేరలని తెలుపబడుచున్నది. ఈ మంత్రి విషీలో నున్న తన ఉద్యోగులతో యీవిషయమై టెలిఫోనులో మాట్లాడారు

శత్రు కాన్వాయిపై దాడి

ఒకసరఫరా నావకు

బాంబులు తగులుట

లండను, జనవరి 5:—

విమానమంత్రిత్వర్గంవారిట్లు ప్రకటించిరి:—

"ఇవాళ ఉదయము కోస్తాపర్గమునకు చెందిన హార్సను విమానములు దక్షిణకోస్తా ప్రాంతాలలో కాన్వాయిలోనుండిన ఒకశత్రు సరఫరానావపై దాడి జరిపినవి. నావకు రెండు బాంబులు తగిలినట్లు కనిపించినది మన ఫైటరు గస్తీవిమానములు ఇవాళ మధ్యాహ్నం ఉత్తర ప్రాన్సులో ఒకఫాక్టరీపై దెబ్బతీసినవి. ఈఫాక్టరీలకు వెళ్లినవాటిలో ఏవిమానమూ నష్టంకాలేదు."

సెంటు పిటరీ, మికలాన్

వ్యవహార చర్చ

వాషింగ్టన్, జనవరి 6:—

కార్డెల్‌హుల్ గారు ఫ్రెంచి రాయబారి హెన్నీహైగారును యీవాళ (సోమవారం) మధ్యాహ్నం సుమారు అరగంటసేపు సెంటు పియరీ, మికలాన్ వ్యవహారము చర్చించిరి. ఈ విషయమై ఆలోచన జరుగుచున్నదనియు, వద తేలను ప్రజలు నమ్మకాదగినయు యం. హైగారు పత్రికాప్రతినిధులకు బయటవచ్చి మీదట చెప్పిరి.

స్త్రీలకు హక్కులతో బాటు బాధ్యతలున్నవి

గృహమంత్ర సౌఖ్యమయినదిలేదు

శ్రీమతి విజయలక్ష్మి పండితుగారి ఉపన్యాసం

మదరాసు, జనవరి 6:—

శ్రీమతి విజయలక్ష్మి పండితుగారు నిన్న సాయంకాలం నాగంబాక్కంలో స్త్రీ కళాశాలయందు, మహిళామండలి సభయందు ఉపన్యసించెను. డా॥ ముద్దులక్ష్మిగారు అధ్యక్షత వహించి, శ్రీమతి పండితుగారిని మంత్రిగ నియమించి కాంగ్రెసు స్త్రీలకు పురుషులతో సమానహక్కులున్నట్లు సూచించెనని యు, ప్రథమ స్త్రీ శాసనసభ్యురాలు మదరాసులో నియమింపబడెననియు చెప్పిరి

శ్రీమతి పండితుగారు మదరాసులో తనకు జరిగిన సన్మానమునకు కృతజ్ఞతలు తెల్పుచు, కాకినాడలో జరిగిన అ. భా. మహిళామండలి సభ గూర్చి మాత్రము తెలిపెదనని రి. 16 సం॥ల క్రిందట కొందరు విద్యావంతులను స్త్రీలచే స్థాపింపబడిన అ. భా. మహిళామండలి స్త్రీల విద్యాభివృద్ధి కారకేగాక, హక్కులగూర్చిగూడ పాటుబడి, న్యాయశాస్త్ర సంస్కారమునందు కొంత విజయము పొందెను. నిరుడే యీ మండలియందు క్రొత్తయువతులు సభ్యులుగా చేరిరి వీరు సంస్థను క్రొత్త పద్ధతులలో జాతీయ దృక్పథములో నడిపింప పాటుబడుచున్నారు. మునిసిపలు ప్రచారకులు, గ్రామవాసులు, ఫాక్టరీలలో పనిచేయువారుగూడ స్త్రీలు యీ సంస్థలో చేరిరి. ఇది సంస్థకు సంతోషకరమే.

స్త్రీలకు యిదివరకులేని హక్కులు యిప్పుడిస్తే తరువాత ఏమిచేస్తారని కొందరడుగుతూ వుంటారు. స్త్రీలకు ప్రత్యేకసమస్య లేమి లేవు. స్త్రీలకు సంబంధించిన వ్యవహారములన్నియు పురుషులకుగూడ సంబంధించినవే పురుషులకు సంబంధించినవన్నీ స్త్రీలకు సంబంధించినవే. ఆస్తిహక్కులు స్త్రీలకొసంగినచో అది పురుషులకు సంబంధం లేకుండా ఎట్లుండును? వీరికి శాస్తి యిచ్చినపుడు వారికి తగ్గిపోవును. సంఘంలో స్త్రీలు పురుషులు కలసియున్నారు. ఇరువురి భావిభాగ్యములు ఒకేవిధంగా నుండును. అయితే స్త్రీలు కేవలం భార్యలు, బాలింతలే కాకుండా సంఘాభివృద్ధికి తోడ్పడు కార్యములందు స్త్రీలుగూడ పాల్గొనుటకు అవకాశ మివ్వాలని కోరుచు, అందుకొరకు యీమండలి పాటుబడుచున్నది.

స్త్రీలకు క్రొత్తహక్కులు చేకూరగానే యిళ్లు సంసారాలు విడచిపోవాలని ఎవ్వరనరు. గృహమంత్ర సుఖమైన దేమిలేదు. సాధారణంగా ఇతరులకుండు స్వాతంత్ర్యం కన్నా నాకు కొంచెం ఎక్కువుంది. అయినా 21 సంవత్సరములనుండి నేను భర్తతో హాయిగా నుండి గృహకృత్యాలు చేసుకొనుచున్నాను. ఇతర పనులెన్నో చేస్తున్నా ఇల్లంత సుఖమైనది ఇంకొకటి లేదనిపిస్తుంది.

ఇండియాలో స్త్రీల ఉద్యమం లన్నింటికి పురుషుల సహాయం చేస్తూనేవున్నారు అది మంచి లక్షణము. క్రొత్త హక్కులు కోరే స్త్రీలందరు తమకుచేకూరు ప్రతిహక్కునందు ఒక ప్రత్యేకబాధ్యత గలదని గుర్తించాలి.

నేమనలు ప్లానింగు కమిటీలో స్త్రీల ఉపసంఘంవారు పెక్కండ్రు స్త్రీలు తమయిండ్లు విడుచకుండా యుండాలనే వాంఛించెదరు. కావున కర్మాగారాలు కార్యాలయాలందు పనిచేయు స్త్రీలసౌకర్యాలకు స్థిరమగు ఏర్పాట్లుచేయవలే యీ గృహిణులు విషయమునందుసూడచేసి యిప్పటివలె వారు పురుషులపై జీవితానికి ఆధారపడవలసినవారుగా నుండక, పురుషులతో సరిసమానమగు సివిలుహక్కులొసంగవలెనని సిఫార్సు చేసిరి

ఆడపిల్లకు పెళ్లి చేసి పంపించి వేయుటకారణమున దాని విద్యాభివృద్ధి నిలిపివేసి దానికన్న మొద్దుగానుండు తమ్ముళ్లకి యెక్కువ చదువు చెప్పిస్తారు అది తప్పు. అవకాశాలుంటే ఆడపిల్లలుగూడ ఉద్యోగాలు చేయగలరు. అందరికి అవకాశాలిస్తే సంఘ కార్యములు బాగా జరగగలవనిరి.

స్త్రీలు గ్రామపునరుద్ధరణకార్యం చేయుటం ఒక ఫాషను అయి పోయింది. అట్లా పనిచేయడం బాగానేవుంది. కాని స్త్రీలు వైద్యసహాయం, హరిజనసేవ మున్నగు నిర్మాణకార్యక్రమములందు పనిచేయవలెను.

యుద్ధంగూర్చి భయపడరాదనియు, స్త్రీలన్నచోటనే యుండి బాధపడినవారికి తగిన సహాయం చేస్తూవుండాలనియు ఆమె చెప్పెను. స్త్రీలు తలపెట్టిన కార్యములన్నిటి యందును పురుషుల నైతికసహాయం వుంటే యెంతకార్యమైనా యికాపడకుండా చేయగలమనిరి. స్త్రీ పురుషుల సమష్టి యత్నములేనిది అభివృద్ధిచెందిన దేశమే లేదని.

క్రీర్తిశేషులు

కె. శ్రీరాములు నాయుడుగారు

మదరాసు, జనవరి 6:—

కె. శ్రీరాములు నాయుడుగారి అంత్యక్రియలు నిన్న సాయంకాలం జరిగినవి పచ్చయ్యప్ప కాలేజి పాఠశాల నిన్న మూసివేయబడినది

మెహరాలీగారి అరెస్టు

బొంబాయి కార్పొరేషనువారి అసమ్మతి

బొంబాయి, జనవరి 5:—

ఈవాళ యిక్కడ కార్పొరేషను సభ జరిగింది. సభలో యే కార్యక్రమమున్నూ జరగకుండానే సభ విరమింపబడెను. యూసుఫు మెహరాలీగారిని అరెస్టుచేసినందుకు అసమ్మతిని తెలుపుటకు కార్పొరేషనువారిపద్ధతి నవలంబించినట్లు తెలిసింది. (ఆ. ప్రె.)

మదరాసు విద్యార్థులకు జిల్లాలలో సౌకర్యాలు

ప్రభుత్వంవారి వుత్తరువులు

మదరాసు, జనవరి 5:—

మదరాసునుండి జిల్లాలోని వివిధస్థలాలకు పోయి ఏ కారణంచేతనైతేనేమి తిరిగి మదరాసునకు క్రిస్మసు సెలవులయనంతరం రాజాలకపోయిన విద్యార్థులందరికి ఆయాయూళ్లందు పాఠశాలలందు ప్రవేశమొసగవలెనని విద్యాశాఖ డైరెక్టరు ఉత్తరువులు పంపినట్లు తెలియుచున్నది. సెకండరీ మీటలు, ప్రైమరీ తరగతులన్నింటికి యిదివర్తించునటు చేర్చుకొనబడినపుడు నిబంధనలలోగల ప్రతిబంధకములను డైరెక్టరు తొలగించును

డా॥ పట్టాభిసీతారామయ్యగారు

చెన్నపురి, జనవరి 6:—

డా॥ పట్టాభిసీతారామయ్యగారు ఇవాళ ఉదయం ఎక్స్‌ప్రెస్‌లో బందరు వెళ్లారు

అయ్యస్వామి నాథనుగారు వందనసమర్పించుటతో సభముగిసెను.

భావిస్థితి ఆలోచించాలి

మధ్యాహ్నం స్త్రీల వైస్తర సంఘమునందు లంచను క్లబులో ఉపన్యసిస్తూ శ్రీమతి విజయలక్ష్మి పండితుగారు "భారతదేశము స్వతంత్రమైనన్నచో ప్రపంచానికి ఉపయుక్తమగు విధమున సహాయం చేసియుండును. కాని పాశ్చాత్యుల చేతిక్రిందపడి తన విలువ మరచిపోయి, పాశ్చాత్యులు అనుకరించుటతో సంతృప్తి చెందుచున్నారనిరి. స్త్రీలు యేపార్టీద్వారానూ కాక, స్వాతంత్ర్యార్హతమును స్వతంత్రంగా గమనించి దానికి తోడ్పడవలెనని హెచ్చరించిరి.

స్త్రీలు సంకుచితమగు కొద్దిపాటి హక్కుల కొరకే పాటుపడగ, యావత్సంఘం, తద్వారా రాజకీయాభివృద్ధికి పాటుబడవలెను. పార్టీ ప్రత్యేక భావాలతో నాలోచించరాదు. నేటి యుద్ధం హిట్లరు తత్వం, ప్రజాప్రభుత్వ విధానాలకు జరుగుచున్నదంటున్నారు! కాని ధనికులు పేదవారినిహింసించుట బలవంతులు బలహీనులను హింసించుట తప్పనేళకాదనిరి. స్త్రీల పలుకుబడి నాభీతత్వంలోకూడాగలదు. యుద్ధానంతర నూతనప్రపంచ వ్యవస్థయందు వ్యవహారములందుగూడ స్త్రీలు పాలుకుబడి యుండగలరు. ప్రస్తుతము స్త్రీలకుండు చిక్కులన్నీ బాగా చర్చించుకోవడం మంచిదనిరి. మనదేశ భౌగోళస్థితినిగూర్చి స్త్రీలుముఖ్యంగా ఆలోచించాలి. మనజ్ఞానంపై యింకొక శతాబ్దం ఎందుకధికారంచేయాలి అది యెంతమాత్రం సహింపరాదనిరి. ప్రతిదేశంలోనున్న మంచియు, భావిప్రపంచమునందు అర్హస్థానం వహించాలని, శ్రీమతి పండితుగారు తెలిపిరి

జార్జనుపతి పంచనము లర్పించుటతో సభముగిసెను.

నేర్పరులైన పనివారు కావలెను

స్వానుభవము గల ఫిట్టర్లు, మెకానిక్కులు, మిల్లర్లు, డైస్కార్పర్లు, పాటర్న్ మేకర్లు, షీట్-మెటల్ పనివారినుండి దరఖాస్తులు కావలెను.

ఇంగ్లీషు, డ్రాయింగు తెలిసినవారికి అధిక్యమివ్వబడును.

హిందూస్థాన్ యైర్‌క్రాఫ్టు లిమిటెడ్.,

బెంగుళూరు.

మదరాసునగర రక్షణ

ప్రభుత్వప్రకటన

మదరాసు, జనవరి 5:—

ప్రభుత్వంవారు యిట్లు ప్రకటించుచున్నారు:—

మేయరుగారి నాయకత్వమున మదరాసు పురజనుల రాయబారవర్గమునకు గవర్నరుగారు 2 వ తేదీన దర్శనమొసంగి యీవిషయములు చర్చించిరి: —

"టిన్‌ఫ్టీకమిటీ" అన్నది మదరాసులోనివాడి రక్షణ సంఘంతో పోటీగా స్థాపింపబడినది కాదనియు, దానితో సహకారం చేయుటకే ఉద్దేశింపబడినదనియు మేయరుగారు తెలిపిరి. ఎ. ఆర్. పి. సంస్థగారు 21 డివిజనులలోను వేరు వేరు సంఘములను నియమించిరి. ఆ సంఘములతో కలసి సేఫ్టీకమిటీవారు ఎట్లు పనిచేయాలో నిర్ణయించుట కొక ఉపసంఘం నియమించాలని సూచింపబడెను.

నగరానికి తగిన రక్షణ యుంటుందని అధికారులు నమ్మకంగా ప్రకటించాలని కోరబడగా, ఏరియా కమాండరు చెప్పిందేమంటే ఇండియా రక్షణకొరకు ఇండియా వెలుపలనే యిప్పుడు యుద్ధాలు జరుగుచున్నవనియు, దొరికినసైన్యం మిలిటరీ సరంజామా అంతా అక్కడకు పంపబడినదనియు నడిచిరి. మదరాసుకి ప్రస్తుతం రాగల ప్రమాదమేమంటే, శత్రు యుద్ధనౌక ఏదయినా కాపలా శిబిరంకండి తప్పించుకొని యీ తీరానికి రావచ్చును. ఇంతకన్న యెక్కువ ప్రమాదం సంభవించినచో నగరం రక్షించుటకు తగు యత్నములన్నియు సిద్ధముగ నుంచబడినవి.

ధరలు కంట్రోలు విషయమున కోతం నూర్పులు పూర్తియగువరకు వేచియుండి బాగుగా నెలకొనిన తరువాత యోచింపవచ్చునని నిశ్చయించబడెను.

నగరం విడచి ప్రజలు పోవుటగూర్చి, బలవంతంగాగాని, ప్రభుత్వ ఉత్తరువు ననుసరించిగాని ప్రస్తుతం ప్రజలు వెళ్లిపోవలసిన అవసరంలేదు.

కాలేజీలు స్కూల్సు తెరువబడును. ఇంతకన్న ఎక్కువ ప్రమాదంవస్తే బలవంతంగా ప్రజలు పోవుటకు ప్రోత్సహింప బడుచున్నారు లేదా బలవంతంగాకూడ నగరంలో కొన్ని భాగాలనుండి పంపించవలసివచ్చును. అందుకొరకు ఏర్పాటులన్నీ సిద్ధచేసి యుంచిరి. తరువాత తరువాత అవసరాన్నిబట్టి ప్రకటించుచుందురు. ప్రస్తుతం ప్రజలు వెళ్లిపోవలసిన అవసరంలేకపోయి, భిక్షుకులను యిండ్లులేనివారిని పంపించివేయు టవసరమని సూచించగ గవర్నరుగారు రాచిమయం ఆలోచిస్తామన్నారు.

మలయా బర్మాలనుండి పరియైన సమయమున వార్తలను పంపవలసిందని ఇండియాప్రభుత్వం వారిని కోరనియు, వైస్రాయి గారికి తాను స్వయంగా తంతివార్త పంపితననియు గవర్నరుగారు తెలిపిరి. రంగూనులో ప్రజలు దాడిజరిగినపుడు బయటకు రాబట్టే ఎక్కువ చదివిపోయిరని వార్తవచ్చిందనియు గవర్నరుగారు తెలిపిరి. రక్షణగోతులు చాలాలోతుగ త్రవ్వరాదని ఏరియాకమాండరుగారు తెలిపిరి. నగరంలో పలుతావులందు గోతులు త్రవ్వించబడుచున్నవనియు, అవెక్కడనున్నవో వివరం తెల్పుచు ప్రకటించబడుననియు తెలుపబడెను.

ఇసుకబస్తాలు కొనవలసిన యిండ్లు యజమానులు డివిజనలు వార్డులు లడిపోలనుండి తెచ్చుకొనవచ్చును. కార్పొరేషను ఉద్యోగులే వీటిని ఇండ్లకు పంచియిచ్చెదరని మేయరుగారు సూచింపగా, అధికారులు సూచిందేయనిరి.

నగరంలో రాత్రులందు పోలీసులు కాపలా శాఖలని మేయరు సూచించెను. చేయవలసిందంతా చేస్తున్నామని పోలీసు కమిషనరుగారు చెప్పిరి.

నెలకు రూ. 1000/-లు సంపాదించుకొనుడు

మీకు నెలకు రు. 1000/-లు సంపాదించుకొనవలెనను ఆసక్తి కలదా? మీ మినర్వా గోల్డు యేజన్సీని తీసికొనుడు. ఈబంగారం గీటురాతిపై అసలు బంగారంవలె గీటుపడును. అసలుబంగారంవలెనే పళ్లెములుగాను, తీగెలుగాను చేయవచ్చును. ఈబంగారంతో చేయబడిన అన్నిరకములను ఆభరణములు దొరకును. ఏజన్సీకి వెంటనే మాకు వ్రాసుకొనుడు. మా ఆభరణముల పూర్తిక్యాటలాగు, 4 తులముల మినర్వాగోల్డు, ఒక జత ఫ్యాన్సీగాజులు, ఒకజత చెవిపోగులు, ఒక బొంబాయి ఫ్యాషన్ ఉంగరము తాంబిల్సుగా పంపబడును. చురుకుదనము, పలుకుబడిగల ఏజంట్లకు సర్వసౌకర్యములు యివ్వబడును. యేజన్సీమరతులకు వెంటనే వ్రాసుకొనుడు. 1 (2-65)

MINERWA GOLD CORPORATION (D. 10) POST BOX 40, AMRITSAR.

మదరాసుయూరోపియనులు

మదరాసు, జనవరి 6:—

మదరాసులోనున్న యూరోపియనులు ముందుగ మదరాసునుండి పంపివేయబడిన నగరంలో వ్యాపించియున్న కడ తులగూర్చి అధికార వర్గములందు విచారింపగ, ఒటు ఉద్దేశపూర్వకంగా అధికారప్రోత్సాహంతో ఏమియు జరగలేదనియు, దేశీయులు భయపడి వెళ్లివచ్చే వారును వెళ్లిపోయువారేమో నని యు తెలుపబడెను. ప్రస్తుతం ప్రజలు వెళ్లిపోవలసిన అవసరంలేదు కాని వెళ్లే అధికారులకు సహాయకారిగా నుంటుందని తెలుపబడెను.

అంబులెన్సుకి రూ. 15000

మదరాసు సెంటుజాన్ అంబులెన్సు సంఘంవారికి సరంజామా కొనుటకు ప్రభుత్వంవారు రూ. 15000 ఒసంగిరి.

కోటలో రక్షణఏర్పాటులు

మదరాసు, జనవరి 6:—

అదివరకు ప్రభుత్వంవారు ప్రకటించిన ప్రకారం, మదరాసు కోటలోగూడ విమానదాడి రక్షణ సమయమునందు వారిని కాపాడుటకు తగిన గతులను యేర్పాటు చేయుటకు నేడు ఇంజనీరులు ఎ. ఆర్. పి. ఉద్యోగులు తణికి చేసిరి. ప్రైసేటు కచేరీలలోగూడ యిట్టి ఏర్పాటులు జరుగునని ఆశింపబడుచున్నది.

జవహరలాలుగారు

రాజకీయ ప్రచారకుల కుద్బోధనం

జబ్బలపూరు, జనవరి 5:—

నిన్నను ఇతరాసీలో రాజకీయ వర్గకులసభ జరిగింది. జవహరలాలు గారు ప్రేయసులో ఆలహాబాదు వెళుతూ నిన్న యితరాసీలో దిగారు. జవహరలాలుగారు కూడా సభలో మాట్లాడారు. మీరు నిర్మాణకార్యక్రమమును జరుపవలెను. కాంగ్రెసుసందేశమును ప్రజలకు తెలియజేయవలెను. బలం గేరు దళములను యేర్పరచవలెను" అని జవహరలాలుగారు చెప్పారు. (ఆ. ప్రె.)

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘం

9, 10 తేదీల సమావేశం

మదరాసు, జనవరి 6:—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులు యిట్లు ప్రకటించుచున్నారు:—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘ కార్యవర్గము, రాష్ట్ర సంఘము సమావేశములు యీనెల 9, 10 తేదీలందు, దుర్గా విలాసు బెజవాడలో జరుగును ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, స్థానిక సంస్థలందు కాంగ్రెసు పార్టీలు పాల్గొనుటగూర్చి చర్చింపబడును. స్థానిక సంస్థలందుకాంగ్రెసుసభ్యులు అధ్యక్షులు ఉపాధ్యక్షులు శాసనసభ్యులు అందరు 10 వ తేదీ సభకు రా ప్రార్థితులు.

అ. భా. కాంగ్రెసుసంఘ సభ్యులు రూ 10 రుసుము చెల్లిస్తేనే సభలో జరుగు సభకు రావలసిందని కాంగ్రెసు కార్యదర్శిగారు ప్రకటించుచున్నారు. ఆంధ్ర సభ్యులు (అ. భా. కాం సంఘంలోనున్నవారు) ఈ రుసుము వెంటనే సేవాగ్రామములోనున్న కాంగ్రెసు కార్యదర్శికి పంపవలెను.

మీ గొంతును చూచుకొనుడు!

అది మీశరీరములో భయంకర వ్యాధులను పుట్టించు పలురకముల క్రిములు మీలో ప్రవేశించుటకు ముఖద్వారము.

వెంటనే త్వరపడి, యీ ద్వారము గుండా క్రిములు లోపల ప్రవేశింపకుండా కాపాడుకొనుడు.

పుమిలెట్

రుచికరమైన బిళ్ళలు

వ్యాధులను నివారించి, రక్షించును. ఆనాసపండు గుణమిందుగలదు. గొంతు, ఊపిరితిత్తులలోని క్రిముల చంపునది.

బెంగాల్ కెమికల్‌వారి ప్రొడక్టు

మద్రాసు యేజంట్లు:

యస్. దేశాయి, గొండర్ అండ్ కో., 41, లండర్ వీధి,

పాకెట్ ప్రెస్

కార్డులు, లెటర్ హెడ్లు, లేబులు, కరపత్రములు, ప్రోగ్రాం, విజిటింగ్ కార్డు వగైరా అచ్చువేసుకొనుట కిది అవశ్యకమైనది. ప్రతిపెట్టెలో కంపోజింగ్ పరికరములన్నియు నుండును.

పెద్ద నం. 2 రూ 1/8/-. నం. 3 రూ 2/-. పోస్టేజి ప్యాకింగ్ రూ 0-14-0 బాబులు ఇంగ్లీషులో వ్రాయును.

CALCUTTA CLOCK CO. (1-8-396).
P.O. Box No. 12203, CALCUTTA.

బెంగాలు మంత్రివర్గం

శరతుబోసుగారికి హక్కుగారికి తంతివార్తలు

కలకత్తా, జనవరి 5:—

శరతుచంద్రబోసుగారిని కలకత్తానుంచి మదరాసు ప్రెసిడెన్సీలో యేదోఒక చెరువులకు పంపినందున మంత్రివర్గంలోవున్న ఫార్వర్డ్‌బ్లాకువారిద్దరు రాజీనామాల నియ్యవలెనని బోసుగారు వారికి తెలియజేశారు. మంత్రివర్గానికి మళ్లీ చిక్కులు వచ్చినందున ఫజులులహుగారు బోసుగారి కొక దీర్ఘమయిన తంతివార్తనుపంపారనిన్నీ, వారిద్దరు రాజీనామాల నియ్యవలెనని బోసుగారు తంతిని పంపారనిన్నీ తెలిసింది దీనిని రిచిహక్కుగారి నడిగితే హక్కుగారేమీ చెప్పలేదు. (ఆ. ప్రె.)

రాష్ట్రకాంగ్రెసు సంఘమునకు చెల్లించవలసిన రూ 1 రుసుము బెజవాడ దుర్గావిలాసు కాంపు ఆఫీసునకు పంపవలెను.

చెవుడు

"చెవుడు పోగొట్టువిధ" చెవుడుగాని, చెవికిసంబంధించిన మరి యేజబ్బయినగాని పోగొట్టునట్టి ఒక గొప్ప అద్భుతమైన క్రొత్తమందు. ఎంతకాలమునుండి ఉన్న చెవుడైనను, నిస్సంశయముగాపోవును చెవిటివారు స్వచ్ఛముగావింటురు. చెవుడు కొంచెమైనను, ఎక్కువగా నున్నను, పూర్తిచెవుడైనను, తీరని చెవుడైనను, జ్వరమువలనగాని, నరములబలహీనతవలనగాని గొంతునసవలనగాని, ముక్కుమరియే ఇతర అవయవములవల్లగాని కలిగిన చెవుడైనను అనుమానములేకుండ మానును. చీము కారుటకూడ ఆగును. మరియు వినికిడిశక్తి శాశ్వతముగ నుండును. ఈఔషధముచే నేనకు వేలు చెవిటివారు బాగుగా వినగల్గుచున్నారు ధర రు. 5 పోస్టేజి అ. 9

ఏజంట్లు:—అప్పో అండు కంపెనీ, 286, చైనాబజారు రోడ్డు, మద్రాసు.

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 7, Thambu Chetty Street, Madras.